జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 15 సంచిక 274 విశాఖపట్నం గురువారం 01 జూన్2023 8 పేజీలు వెల : 5.00




## టపాసుల గోదాంలో పేలుడు..

### ముగ్గురు మృతి..

తిరుపతి : తిరుపతి జిల్లాలోని వరదయ్యపాలెంలో గల టపాసుల గోదాంలో భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ముగ్గురు మృతి చెందారు. ఇరువురికి గాయాలయ్యాయి. ఘటన స్థలంలో భారీగా మంటలు ఎగసిపడుతున్నా యి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. క్షత గాత్రులను 108 ప్రభుత్వాసుపత్రికి తరలిచించారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వరదయ్యపాలెం ఎస్ఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

### ఆగస్ట్‌నుండి జగన్

## విశాఖలో మకాం..!



అమరావతి, : ఈ ఏడాది ఆగస్టులోనే విశాఖకు మకాం మార్చాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి నిర్ణయించారు. ముందుగా ముఖ్యమంత్రి కార్యాలయాన్ని మాత్రమే తరలించే యోచన లో ఉన్నారు. కార్యాలయానికి అవసరమైన హంగులతో భవనాలు రుషికొండపై రూపు దిద్దుకుంటున్నా అందుకు కొంత వ్యవధి పడుతుందని ఈలోగా రుషికొండకు సమీపం లోని ఓ భవనం సీఎంఓకు అనుకూలంగా ఉంటుందని అధికారులు పరిశీలించారు. విశాఖ నుంచి పాలన వ్యవహారాలను కొనసాగించేందుకు కేంద్ర పెద్దలు కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఇటీవల ముఖ్యమంత్రి జగన్ మూడు రోజులు ఢిల్లి పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హెూంమంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు పెద్దలను కలుసుకున్న సంగతి విదితమే. మూడు రాజధానుల వ్యవహారం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే అంశంపై కూడా కేంద్ర పెద్దలతో సంప్రదింపులు జరిపినట్లు తెలియవచ్చింది.

## కులరహిత సమాజాన్ని నిర్మించడమే నా లక్ష్యం..

### డాక్టర్ కటికల శివ భాగ్యారావు






విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి) :అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ 13వ రాష్ట్ర స్థాయి కేడర్ క్యాంప్ సమావేశాలను బందర్ రోడ్ లోని మనోరమ హెూటల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి జి పులి సునీల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ బానిసత్వం నుండి అందరం బయట పడాలన్నారు. బలపడాలంటే క్షేత్ర స్థాయిలో కార్యాచరణ ఉండాలన్నారు. దళిత వాడలను పంచాయితి చేసుకునే విధంగా కార్యాచరణ ఉండాలని,దాని వలన కొంతమందికైన పవర్ వస్తుందన్నారు. దళితులందరు ఏకమైతే అంబేద్కర్ కలలు సాకరవమౌతాయన్నారు.




జె.బీ.రాజు మాట్లాడుతూ అంబేద్కర్ వేలు చూపించి పోరాటం చేయమన్నారని అన్నారు. అంబేద్కర్ పాలితులుగా కాదు పాలకులుగా ఉండాలన్నారు. పేబ్యాక్ టు సోసైటి అంటే డబ్బులు ఇవ్వడమే కాదు సమయాన్ని కూడ ఇవ్వాలన్నారు. ఎఎఎఫ్ ద్వారా 7500 మంది ఎస్ సి, ఎస్ టి న్యాయవాదులను ఏకం చేయడానికి కృషి చేయలన్నారు.

**బెజవాడ బార్ ఆసోసియేషన్ రాజా మాట్లాడుతూ..**

ఈ సభ రాజ్యాధికారాన్ని సాధించేలా నమ్మకాన్ని కలిగిస్తుందన్నారు. దళితుల్లో అరుణ్ కుమార్ బాబా సాహబ్ ఆలోచనలతో పని చేస్తున్నారని అన్నారు. నీతి నిజాయితీ తో పని చేస్తే మనకు 3 సీట్లు ఖాయమన్నారు. రాజ్యాధికారం వైపు అడుగులు వేసెందుకు కృషి చేద్దామని అన్నారు. ఈ సమావేశానికి రామకృష్ణ సభా అధ్యక్షులుగా వ్యవరించారు. (మిగతా 2లో..)

## ఏపీలో భూముల ధరలు పెంపు..

### ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగల్..

అమరావతి : ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో భూముల ధరల పెంపుదలకు గ్రీన్ సిగల్ ఇచ్చింది. గత ఏడాది భూమి విలువ పెంచిన కొత్త జిల్లాల్లో కాస్త తక్కువగా భూముల ధరలను పెంచింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో 30 నుండి 35 శాతం వరకు భూముల విలువ పెరగనుంది. జూన్ 1వ తేదీ నుండి భూముల విలువ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో గత రెండు మూడు రోజులుగా రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ల కోసం పెద్ద ఎత్తున ధరఖాస్తులు వస్తున్నాయి. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సేవలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిపోయింది. రాష్ట్రంలోని 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. భూముల ధరలు పెరగడంతో రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ కూడ పెరగనుంది. స్టాంప్ డ్యూటీ పెరగడంతో భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరిగే అవకాశం ఉంది.



### నాలుగో దశలో ఉద్యోగులు ప్రత్యక్షంగా పాల్గొంటారు: బొప్పరాజు

విజయవాడ: ఉద్యోగ సంఘాల ఉద్యమాలతో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని జీవోలు జారీ చేసిందని.. కానీ ఆర్థికాంశాలతో ముడిపడిన డిమాండ్లు పరిష్కారం కాలేదని ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. జూన్ 10లోపు ప్రభుత్వం స్పందించకుంటే నాలుగోదశ ఉద్యమం చేపడతామని చెప్పారు. జూన్ 8న గుంటూరులో నిర్వహించనున్న ఏపీ జేఏసీ అమరావతి ప్రాంతీయ సదస్సు పోస్టర్లను ఆయన విడుదల చేశారు. గత 84 రోజులుగా తమ ఉద్యమం కొనసాగిస్తున్నామని.. దీన్ని చులకగా చూస్తే ప్రభుత్వానిదే తప్పు అని బొప్పరాజు అన్నారు. నాలుగో దశలో ఉద్యోగులు ప్రత్యక్షంగా పాల్గొంటారని.. అప్పుడు ఉద్యమం తమ చేతుల్లో ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. సీఎస్‌తో చర్చలకు గురువారం వెళ్తున్నట్లు తెలిపారు.

## అవినాష్‌రెడ్డికి బిగ్ రిలీఫ్

### తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్..




హైదరాబాద్ బ్యూరో : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హై కోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తనపై సిబిఐ కఠిచర్యలు తీసుకోకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై హై కోర్టులో గతవారం ఇరు పక్షాల వాదనలు ముగిశాయి. ఈనెల 31న తీర్పు ప్రకటిస్తామని, అప్పటి వరకు అవినాష్ పై చర్యలు తీసుకోరాదని కోర్టు మంధ్యతర ఆదేశాలిచ్చింది. బుధవారం కోర్టు ప్రారంభమైన వెంటనే వేసవి సెలవుల ప్రత్యేక బెంచ్ న్యాయమూర్తి అవినాష్ రెడ్డికి బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు ప్రకటించారు.

## త్వరలో గ్రూప్ -1, గ్రూప్-2 నోటిఫికేషన్లు: గౌతమ్ సవాంగ్

విజయవాడ: త్వరలోనే గ్రూప్-1, గ్రూప్-2 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ తెలిపారు. విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడారు..గతేడాది సెప్టెంబర్‌లో విడుదలైన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు సంబంధించిన మెయిన్స్ పరీక్షలను జూన్ 3 నుంచి 10 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు సవాంగ్ తెలిపారు. ఈ ఏడాది జనవరి 8న ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించామని సవాంగ్ చెప్పారు. పరీక్షలు జరిగిన 19 రోజుల్లోనే ఫలితాలు ప్రకటించామని.. 6,455 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారన్నారు. జూన్ 3 నుంచి మెయిన్స్ పరీక్షలను 10 జిల్లాల్లోని 11 కేంద్రాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఉదయం 8.30 గంటల నుంచి 9.30 వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు.కేవలం 15 నిమిషాలు మాత్రమే గ్రేస్ పిరియడ్ ఉంటుందని.. ఆ సమయం దాటితే లోనికి అనుమతించబోమని స్పష్టం చేశారు. జులైలో మెయిన్స్ ఫలితాలు వెల్లడించి ఆగస్టు చివరి నాటికి గ్రూప్-1 ఇంటర్వ్యూలు పూర్తిచేస్తామని గౌతమ్ సవాంగ్ తెలిపారు.






# కులరహిత సమాజాన్ని నిర్మించడమే నా లక్ష్యం..






(మొదటి పేజీ తరువాయి)

**అంబేద్కర్ ఛానల్ ఛైర్మన్ శివభాగ్యారావు మాట్లాడుతూ....**

రామకృష్ణ ఎస్ సి ,ఎస్ టి ల కోసం ఆయన కృషి మరువలేనిదని అన్నారు.గత 23 సంవత్సరాల నుండి పేబ్యాక్ టు సోసైటి ద్వారా పని చేస్తున్నామన్నారు.నా బందువులైన అక్క చెల్లెల్లకోసం బ్యాంకింగ్ వ్యవస్థను పెట్టామని అన్నారు. మన గురించి మరోకరు చెప్పరని అంబేద్కర్ గురించి ఎవరూ చెప్పరని అన్నారు.బహుజనులకు అండగా ఉండాలని స్నేహ టివి,మాష్టర్ కీ ఛానల్, ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రికను మొదలు పెట్టామన్నారు.నా ఊపిరి ఉన్నంత వరకు అంబేద్కర్ ను, అంబేద్కర్ విధానాన్ని వదలనన్నారు.ఐక్యత ఏ కులంలో లేదని అన్నారు. ఏ ఒక్క కులంతో రాజ్యాధికారం రాదన్నారు.బహుజన రాజ్యాధికారం రావాలంటే బిసి,ఎస్ సి, ఎస్ టి ల అభ్యుదయ వాదులు అందరు ఒక తాటి పైకి రావాలన్నారు. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో...మన జీవితం మళ్ళీ మళ్ళీ తిరిగి రాదని మరి గెలుపు సాధించాలంటే మనకు భయం పోవాలన్నారు.మామ్ పద్దతిని (ఎం ఏ ఎం ) అవలంభించాలన్నారు.మెంబర్ షిప్ కావలని,కన్సెప్ట్ ఒప్పుకోనే వారు మెంబెర్స్ కావాలన్నారు.675 మండలాల్లో అడ్వకేట్స్ మనకు ఉంటారన్నారు. మీడియా కావాలన్నారు.మాష్టర్ కీ శాటిలైట్ లైసెన్స్ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. మీడియాను డీ సెంట్రలైజ్ చేస్తున్నామని చెప్పారు.ఛానల్ ను ఇండిపెండెంట్ ఓనర్స్, డైరెక్టర్లు ఉంటారన్నారు.మీడియా,మెంబర్స్ తో రాజ్యాధికారం సాధిస్తామన్నారు. అంబేద్కర్ ఇంత కష్టపడి ఓటు హక్కును కల్పిస్తే మనం కనీసం మద్దత్తు ధర లాగ ఓటుకి రోజుకు 500 రుపాయలు చోప్పున 912500 రుపాయలు ఇవ్వాలి లేదా మనకే ఓటు వెయ్యాలని ప్రతీ ఒక్కరికి తెలియ పరచాలి.జనాభా ప్రాతిపదికన సీట్లు ఇస్తామన్నారు. 10లక్షల మంది చేరిన తరువాత పార్టీ పెడతామన్నారు.అంబేద్కర్ కోరుకున్న కులరహిత సమాజాన్ని నిర్మించడమే మా లక్ష్యమన్నారు. సమతా కులం రావలన్నారు. ఎస్ సి రిజర్వేషన్ పై గెలిచిన తరువాత ప్రత్యేక నియోజక వర్గాలు కావాలన్నారు.జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కావాలని. జనాభా ప్రాతిపదికన ఎబిసిడిలు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి పీజెఆర్ సుధాకర్, శ్రీనివాస్ యాదవ్ ,అమరనాధ్ ,అరుణ్ కుమార్, ఏపీ పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్, ఏపీ మాస్టర్ కి టీవీ ఛానల్ మీడియా ఇన్చార్జ్ గురజాల శ్రీనివాసరావు, రాష్ట్రం నలుమూలల నుండి పెద్ద ఎత్తున న్యాయవాదులు పాల్గొన్నారు.







## 'సప్నే హెూంగే అప్నే' కార్యక్రమాన్ని ప్రారంభించిన షెల్ లూబ్రికెంట్స్

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి మే 31: లూబ్రికెంట్స్లో ప్రపంచ వ్యాప్తంగా అగ్రగామిగా ఉన్న షెల్, నేడు 'సప్నే హెూంగే అప్నే' ప్రచారం ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది మెకానిక్ కమ్యూనిటీ కోసం వారి ప్రయాణంలో భాగస్వామిగా ఉండటం ద్వారా వారి కలలు మరియు ఆకాంక్షలకు మద్దతునిచ్చే ఉద్దేశ్యంతో కూడిన కార్యక్రమం షెల్ లూబ్రికెంట్స్ ఇండియా ఇటీవల నిర్వహించిన ఒక అంతర్గత సర్వే ద్వారా ఈ కార్యక్రమం కు రూపకల్పన చేశారు. ఈ అధ్యయనం వెల్లడించే దాని ప్రకారం చాలా మంది మెకానిక్లు అమ్లానీ (వర్కాప్ అప్)బీ పరివార్ (పిల్లల విద్య మరియు కుటుంబ అవసరాలు)బీ పెహ్చాన్ (గుర్తింపు)బీ మరియు బ్రాండ్తో అనుబంధించేటప్పుడు హునార్ (స్వీయ-స్కిల్లింగ్) వంటి భావోద్వేగ లక్షణాల ద్వారా నడపబడుతున్నారు. ఈ అంశాలులో అర్థవంతంగా తమకు మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చే బ్రాండ్లను చూస్తున్నారు. షెల్ లూబ్రికెంట్స్ ఇండియా ఆటోమోటివ్ సేల్స్ మరియు మార్కెటింగ్ మేనేజర్ అమిత్ ఘుగ్రే మాట్లాడుతూ, "షెల్ వద్ద, మేము అనేక సంవత్సరాలుగా భారతదేశ మెకానిక్ కమ్యూనిటీకి అనేక విధాలుగా మద్దతునిచ్చాము మరియు తగిన సాధికారత కల్పించాము. వారి ప్రతి ప్రయాణాన్ని విజయవంతం చేయడానికి షెల్ తమ లోతైన అనుభవం, అసాధారణ జ్ఞానం మరియు బలమైన పని విలువల ను తీసుకురావడం ద్వారా ఒక విశ్వసనీయ భాగస్వామిగా ఉంది. 'సప్నే హెూంగే అప్నే' అనేది వారి ప్రయత్నాలకు మాదైన అభినందనలకు చిహ్నం, ఇది వారు మరియు వారి కుటుంబాలు ధైర్యంగా కలలు కనేందుకు వీలు కల్పిస్తుందని మేము ఆశిస్తున్నాము" అని అన్నారు.

## 8 గిన్నిస్ రికార్డులను సాధించిన శివ నారాయణ్ జ్యువెలర్స్

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ప్రముఖ జువెలర్స్ శివ నారాయణ్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎనిమిది గిన్నిస్ ప్రపంచ రికార్డ్స్ టైటిల్స్ను సాధించడం ద్వారా అసాధారణమైన గుర్తింపు పొందింది. చరిత్రలో అటువంటి ప్రతిష్టాత్మక మైలురాయిని సాధించిన మొదటి భారతీయ ఆభరణాల వ్యాపారిగా పేరు గాంచింది. ఈ మహత్తర సందర్భాన్ని స్మరించుకోవడానికి హైదరాబాద్లోని మంత్రముగ్ధులను చేసే తాజ్ ఫలక్నుమా ప్యాలెస్లో గొప్ప వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ ఫ్యాషన్ ఐకాన్, దిశాపటాని శివ నారాయణ్ యొక్క భారీ ఆభరణాలతో అలంకరించబడి ర్యాంప్ వాక్ చేసారు. ఎంతో మంది ప్రముఖులు కార్యక్రమానికి విచ్చేసారు. ఎక్స్పెరిమెంటల్ జోన్-రికార్డ్ బ్రేకింగ్ ఆభరణాలను ప్రదర్శించడం కార్యక్రమంలో ఆకర్షణ గా నిలిచింది.

## 14 వేల మందికి ఫ్రీ ఎడ్యుకేషన్

విజయవాడ, మే 31, :రైట్ టూ ఎడ్యుకేషన్ పథకం కింద ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో 14వేల మంది చిన్నారులకు ఉచితంగా ఒకటో తరగతిలో అడ్మిషన్లు కల్పించారు. మే 30వ తేదీలోగా విద్యార్థులు అడ్మిషన్లు ఖరారు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.:ఉచిత విద్య పథకంలో విద్యార్థులు చేరడానికి గడువును పెంచుతున్నట్లు ఏపీ విద్యా శాఖ ప్రకటించింది. ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం సెక్షన్12(1) (అ) ప్రకారం 2023-2024 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం సీట్లను పేదలకు కేటాయించాల్సి ఉంది. ఎః/ఎఆూఇ/అఖాఇ/ాబిజీబివ సిలబస్ అమలు చేస్తున్న పాఠశాలలలో 1 వ తరగతిలో ఎంపికైన విద్యార్థులు బడిలో చేరేందుకు గడువు పెంచినట్లు పాఠశాల విద్య కమిషనర్ స్.సురేష్ కుమార్ తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆర్జేడీలకు, డీఈవోలకు కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ గారు ఆదేశాలు జారీ చేశారు.ఉచిత నిర్బంద విద్యాహక్కు చట్టం సెక్షన్12(1) (అ) ప్రకారం 2023-2024 విద్యా సంవత్సరంలో అన్ని రకాల బడుల్లో అడ్మిషన్లు కేటాయించారు. మొదటి విడత ఫేజ్1లో అడ్మిషన్ కేటాయించని పిల్లలతో పాటు రెండవ విడతలో దరఖాస్తు చేసుకున్న పిల్లలకు లాటరీ ద్వారా 14192 మంది విద్యార్థులను ఉచిత నిర్బంధ విద్య పథకానికి ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థుల జాబితా లను, వారికి కేటాయించిన పాఠశాలల వివరాలను జిల్లాల వారీగా జిల్లా విద్యాశాఖాధికారులు మరియు అడిషల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, ఆర్జేడీలకు పంపారు. ఎంపికైన విద్యార్థుల తల్లి తండ్రులకు, వారికి కేటాయించన పాఠశాలల వివరాలు, ఇతర సమాచారాన్ని తెలియచేశారు. జిల్లా విద్యాశాఖాధికారులు మరియు అడిషల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష కార్యాలయాల ద్వారా , విద్యార్థులకు కేటాయించిన పాఠశాలల్లో 28వ తేదీలోగా చేరాలని సూచించారు. ఆ గడువును మరో రెండ్రోజులు పెంచుతూ పాఠశాలవిద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది.రైట్ టూఎడ్యుకేషన్ కింద అడ్మిషన్లు పొందిన వారు జూన్ 30వ తేదీలోగా వారికి కేటాయించిన పాఠశాలల్లో అడ్మిషన్లు పొందాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

## 12 ఏళ్లు దాటితే... నో ఎంట్రీ

తిరుమల, మే 31, :12 ఏళ్లు దాటిన వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డుపైకి అనుమతించకూడదని టీటీడీ నిర్ణయించింది. తిరుమల ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు గాను టీటీడీ నిర్ణయం తీసుకుంది. గత వారం రోజుల వ్యవధిలో రెండు ప్రమాదాలు జరిగాయి. ఈ నెల 24న 28వ మలుపు వద్ద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణీకులు గాయపడ్డారు. ఈ ఈ నెల 29న తిరుమల ఘాట్ రోడ్డు ఆరో మలుపు వద్ద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 15 మంది కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తులు గాయపడ్డారు. తిరుమల ఘాట్ రోడ్డులో వరుస ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఘాట్ రోడ్డులో వాహనాల పర్యవేక్షణకు పోలీస్, విజిలెన్స్ , ట్రాన్స్ పోర్టు, విభాగాలతో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసింది టీటీడీ.మరో వైపు 12 ఏళ్లకు పైబడిన వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డులో వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని టీటీడీ నిర్ణయం తీసుకుంది. సెల్ ఫోన్ డ్రైవింగ్ , వేగంగా వాహనాలు నడపడం, నిద్రలేమి , ఫిట్ నెస్ లేని వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు. ఘాట్ రోడ్డులో ఫిట్ నెస్ లేని వాహనాలు ప్రమాదాలకు కారణంగా మారుతన్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతో 12 ఏళ్లు దాటిన వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డుపైకి అనుమతి ఇవ్వకూడదని టీటీడీ నిర్ణయం తీసుకుంది.

## నాలుగేళ్ల పరిపాలన - తీరు తెన్నులు - మేధావులు,పాత్రికేయులతో రౌండ్ టేబుల్ సదస్సు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి మే. 30 : వై.ఎస్. జగన్ మోహనరెడ్డి ముఖ్య మంత్రి గా బాధ్యతలు చేపట్టి మంగళవారం (30.05.2023)నాటికి 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో సి.ఆర్. మీడియా అకాడమీ కార్యాలయం లో మేధావులు, పాత్రికేయులతో రౌండ్ టేబుల్ సదస్సును నిర్వహించడం జరిగింది. ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో "ప్రభుత్వ నాలుగేళ్ల పరిపాలన - తీరు తెన్నులు" పై వక్తలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కొమ్మినేని శ్రీనివాస రావు, చైర్మన్ సి.ఆర్. మీడియా అకాడమీ మాట్లాడుతూ పేద ప్రజల పాలిట ఆంధ్ర ప్రదేశ్ స్వర్గధామం. సంక్షేమం, పరిపాలనా సంస్కరణలు ప్రాధాన్యతాంశాలు గా ముఖ్యమంత్రి పరిపాలన పై తమదైన ముద్ర వేశారు. గతం లో ఎన్నడూ లేని విధంగా వృద్ధాప్య, ఇతర సంక్షేమ పెన్షన్లు వాలంటీర్లు ఇళ్ల వద్దనే ప్రతి నెల 1 వ తేదీనే అందించడం ఆంధ్ర ప్రదేశ్ లో తప్ప ఎక్కడా అమలు అయి వుండదు. గతంలో ఎం.ఆర్.ఓ కార్యాలయాల చుట్టూ, స్థానిక జన్మభూమి కమిటీల చుట్టూ పేదలు తమకు అందాల్సిన పథకాల కోసం తిరగాల్సిన పరిస్థితి జగన్ మోహన రెడ్డి వరిపాలనలో పూర్తిగా మారింది. వాలంటీర్ల ద్వారా అన్ని సేవలు ప్రజలకు సకాలంలో అందించడం ద్వారా నూతన ఒరవడికి ముఖ్య మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ విధానం నచ్చని పెత్తందారీ వ్యవస్థకు ప్రతినిధులు ప్రస్తుత పరిపాలను ను 'నరకం' గా అభివర్ణించడం లోని ఔచిత్యం వారికే తెలియాలి అన్నారు. పి. విజయ బాబు, చైర్మన్, అధికార భాషా కమిటీ మాట్లాడుతూ రాష్ట్ర విభజన పూర్తి అశాస్త్రీయంగా జరిగింది. అనుభవానికి పెద్ద పీట వేసి అప్పటి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు. ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా పాలన సాగడం వల్ల అధికార పీఠం నుంచి వారిని 23 సీట్లకు పరిమితం చేశారు. సాంప్రదాయేతర రాజకీయాలకు జగన్ శ్రీకారం చుట్టి సంతృప్త (100%) పద్ధతి లో కుల, మత, రాజకీయ, వివక్షతలు లేకుండా పేదలందరికి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నారు. ఒక అపురూప శిల్పిలా అసంపూర్తి శిల్పం లాంటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రూపు రేకల్ని మార్చుతున్నారు. జన నాయకుడుగా జనం కోసం పనిచేస్తూ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలనుఎన్ని కష్టాలకైనా ఎదురునిలిచి నెరవేరుస్తున్నారు. కోవిడ్ సమయం లో సైతం సామాన్య ప్రజలకు అండగా నిలిచి ప్రాణ నష్టాన్ని నివారించ గలిగారు. మేధావుల ముసుగులో, పరిశీలకుల ముసుగు లో కొందరు చేస్తోన్న విపరీత వ్యాఖ్యానాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.గాజులపల్లి రామచంద్రా రెడ్డి, సభ్యులు, అధికార భాషా కమిటీ మాట్లాడుతూ ముఖ్య మంత్రి గా జగన్ మోహన రెడ్డి చేపట్టిన పలు ప్రజాహిత కార్యక్రమాలను వక్రీకరించి ప్రజలను తప్పు దారి పట్టిస్తోన్న ప్రచారం పట్ల జాగ్రత్తవహించాలి. అటువంటి ప్రయత్నాలను ఖండించాలి.డా. శ్రీమతి జి. అనిత, జర్నలిజం హెడ్, నాగార్జున యూనివర్సిటీ మాట్లాడుతూ అభివృద్ధి లోని అంతరాన్ని సరిచేసేందుకు సరికొత్తగా వాలంటీర్ల వ్యవస్థ, గ్రామ/వార్డు సచివాలయాలవ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు వంటివి ఏర్పాటు చేయడం పరిపాలనను కొత్త పుంతలు తొక్కించింది. నాడు-నేడు ద్వారా విద్యావ్యవస్థకు జవజీవాలునింపారు. ఆంగ్ల మాధ్యమం పాఠశాల విద్యనుంచి ఏర్పాటు చేయగలగడం విద్యార్థులకు మేలు చేయగలదు. మహిళల భద్రతలో "దిశ" ప్రాముఖ్యత ఎనలేనిది అని కొన్నిసార్లు. వి.వి.ఆర్. కృష్ణం రాజు, ప్రధాన సంపాదకులు, జర్నలిస్ట్ ఆంగ్ల మాస పత్రిక మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలో జగన్మోహన రెడ్డి 2. 1 లక్షల కోట్లను ప్రజల ఖాతా లోకి ట్రాన్స్ఫర్ చేయగలిగారు. కేంద్రంలో ప్రధాని గత 9 ఏళ్లలో దేశ వ్యాప్తంగా 10 లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లోకి మళ్ళించారు. అన్ని రంగాల్లోనూ,రాష్ట్ర పరిస్థితి మెరుగైంది. ముఖ్య మంత్రి పరిణితి చెందిన రాజనీతి వేత్త గా మార్పు చెందారు. వాస్తవాల్ని మరుగున పరుస్తూ, ఆయన పై చేస్తోన్న దాడిని ఖండించాలి అన్నారు. ఈ. శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి మాట్లాడుతూ జగన్ మోహన రెడ్డి కి 2. లక్షల కోట్ల అప్పుతో, 41 వేల కోట్ల బకాయిలతో కూడిన రాష్ట్రాన్ని అప్పటి ప్రభుత్వం అప్పచెప్పింది. తదనంతరం కరోనా విజృంభణ వల్ల ఆదాయం అంతంత మాత్రం. అయినప్పటికీ సంక్షేమ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అందించారు. మేనిఫెస్టో లో ప్రజలకిచ్చిన హామీలను 98 శాతం పూర్తిచేసిన ఏకైక ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డిది. రాష్ట్రం లోని కోటి 53 లక్షల కుటుంబాలలో ప్రతి కుటుంబం ఏదో ఒక పథకం క్రింద లబ్ది పొందిందని అన్నారు. నిమ్మరాజు చలపతి రావు, సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ నిజాలు వ్రాసి వాస్తవాలు ప్రజలకు వివరించాల్సిన పత్రికలు కొన్ని వాటి బాధ్యతను విస్మరించడం విచారకరం. ముఖ్య మంత్రి స్థాయి లో ఇచ్చిన హామీలు నెరవేరక పోవడం చూశాం. అయితే, ప్రతి హామీ ని జగన్ మోహన రెడ్డి అమలుచేశారు. కె.బి.జి. తిలక్, సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ అభివృద్ధి అనేది మనం చూసే దృక్పథం బట్టి ఉంటుంది. జగన్ మోహనరెడ్డి పేదల పక్షం అని పలు సందర్భాల్లో నిరూపణ అయ్యింది. రాజకీయ పక్షాలు, కొన్ని పత్రికలు, న్యూస్ చానెళ్లతో అనుక్షణం పోరాటాల తో ఆయన ఎక్కడా తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే వున్నారు. విద్య, వైద్యం వంటి రంగాల్లో మౌలిక వసతుల కల్పన పెద్ద ఎత్తున జరుగుతోంది. రెహానా బేగం, బ్యూరో చీఫ్, ఎన్.టి.వి మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా పరిపాలనను ప్రజలకు చేరువ చేయడం తో పాటు, జిల్లాల విభజన కొత్త రెవిన్యూ డివిజన్ల ఏర్పాటు ద్వారా పరిపాలన ను సరళతరం చేయడం జరిగింది. "వెల్ఫేర్ ఎకానమీ" ద్వారా ప్రజలకు నేరుగా నిధులు ఇవ్వడం, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగి ఆ డబ్బు చలామణి అవ్వడం ద్వారా అన్ని వర్గాలకు మేలు జరిగింది. సామాజికంగా బి.సి.,ఎస్.సి. ఎస్.టి., మైనారిటీలకు 50 శాతం పదవులు ఇవ్వడం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలు అలవడ్డాయి. అదేవిధంగా మహిళలకు 50 శాతం పదవులు ఇచ్చి రాజకీయంగా వారిని ప్రోత్సహించడం జరిగింది. 31 లక్షల ఇళ్ల స్థలాలకు మహిళలకే ఓనర్ షిప్ కల్పించడం జరిగింది. అంతెందుకు రేషన్ కార్డు ల్లో గృహ యజమాని గా మహిళలనే గుర్తించడం చూస్తున్నాం. "దిశ" చట్టం కాకపోయినప్పటికీ, మహిళల అత్యాచారం కేసుల్లో త్వరితమైన న్యాయం జరిగే పరిస్థితులు నెలకొన్నాయి. ఎం.సి. దాస్, రిటైర్డ్ ప్రొఫెసర్ మాట్లాడుతూ జగన్ మోహన రెడ్డి పాలనలో రాష్ట్రం "సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు" సాధనలో దేశంలో 4 వ స్థానం లో నిలిచింది. వ్యవసాయ రంగం లో 13. 8 శాతం,పారిశ్రామిక రంగంలో 16.36 శాతం,సేవల రంగం లో 18.91 శాతం అభివృద్ధిని సాధించింది. ప్రజా వనరుల పై పెట్టే పెట్టుబడి అన్నిటికంటే శ్రేష్ఠమైనది. ఎం.వి.ఎస్. నాగి రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమీషన్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మేనిఫెస్టో లో వున్న అన్ని హామీలు అమలు చేసిన ఏకైక ముఖ్య మంత్రి జగన్ మోహన రెడ్డి, పిల్లలకు మనం ఇవ్వగలిగిన ఏకైక ఆస్తి విద్య అని ముఖ్య మంత్రి చెబుతూంటారు. ఆ దిశలోనే ఆయన వనిచేస్తున్నారు. పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తేవడం జరిగింది. సచివాలయ వ్యవస్థ ను ముస్సోరి లోని లాల్ బహుదూర్ శాస్త్రి అడ్మినిస్ట్రేషన్ అకాడమీ అఖిల భారత సర్వీసు అధికారులకిచ్చే శిక్షణ లో ఒక అంశం గా చేర్చుకోవడం గర్వకారణం. అభివృద్ధి కార్యక్రమాల పై, ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాన్ని చూస్తూ మేధావులు మౌనంగా వుండకూడదు అని విచ్చేసిన ప్రతిఒక్కరూ ప్రశంశలతో ముంచెత్తారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 01, జూన్ 2023

# తుర్కియే నరేంద్రుడు ఎర్డోగాన్

ప్రగతిశీల చరిత్ర నిర్మాణ నేపథ్యం ఉన్న దేశాలు, కొన్నిసార్లు వివిధ రాజకీయ రూపాలలో ఆవిర్భవించే నియంతృత్వ నాయకుల కారణాన గాడి తప్పుతుంటాయి. తమ రాజకీయ అధికారాన్ని పటిష్ఠపరచుకోవడానికి ఒకవైపు వివిధ జాతీయ, ధార్మిక విధానాలను ప్రచారం చేస్తూ మరో వైపు తమ లక్ష్యానికి అనుగుణంగా పాలన, రాజకీయ వ్యవస్థలను సంస్కరణల పేరిట ప్రక్షాళన చేస్తూ ప్రత్యర్థులను క్రమేణా అణగదొక్కుతారు. కేంద్రీకృతమైన అధికార వ్యవస్థను నెలకొల్పడం ద్వారా అప్పటి వరకు ఉన్న భిన్న స్వరాలు, విభిన్న అధికార కేంద్రాలను బలహీనపర్చడమే వారి లక్ష్యం. మధ్యప్రాచ్యంతో పాటు కొన్ని ఇతర దేశాలలో అమలులో ఉన్న ఈ రకమైన నియంతృత్వ జాడ్యం ఇప్పుడు అమిత అధికార దాహం కలిగిన నాయకులు ఉన్న ఇతర దేశాలకు కూడ విస్తరిస్తోంది. వర్తమాన ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో తుర్కియే (ఇటీవలి వరకు ఈ దేశాన్ని టర్కీగా వ్యవహరించేవారు) ఒకటి. ఒకప్పుడు ధార్మిక ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు తుర్కియే కేంద్రబిందువుగా ఉండేది. మొదటి ప్రపంచ సంగ్రామమనంతరం ఖిలాఫత్ వ్యవస్థ రద్దయింది. ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ముఖ్యంగా భారతీయ ముస్లింలు ఖిలాఫత్ వ్యవస్థ పునరుద్ధరణకు ఆందోళన చేశారు. ఖిలాఫత్ ఉద్యమానికి మద్దతు నివ్వడం ద్వారా భారత స్వాతంత్ర్య సమరానికి ముస్లింల మద్దతును సమీకరించడంలో గాంధీజీ సఫలమయ్యారు. మొదటి ప్రపంచ యుద్ధంలో పరాజయం పాలయిన తుర్కియే ముస్తాఫ కమాల్ నాయకత్వంలో ఒక బలీయమైన శక్తిగా ఎదిగింది. తుర్కియేను ఒక లౌకిక దేశంగా ఆయన తీర్చిదిద్దారు. అయితే గత రెండు దశాబ్దాలుగా పరిస్థితి మారిపోయింది. తన అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకై తుర్కియేను దేశాధినేత రెసెప్ తయీప్ ఎర్డోగాన్ మళ్లీ ఇస్లామీకరణ వైపు తీసుకెళుతున్నారు. ఈ దిశగా ఆయన దేశంలోని పలువురు రాజకీయ ప్రత్యర్థులను అణచివేశారు. మీడియా ప్రతినిధులు, చివరకు సైనికాధికారులను కూడా నిర్బంధించారు. పార్లమెంటు సమావేశాలు కుదించడం, సభ్యులకు సమయం తగ్గించడం, హైకోర్టు, సుప్రీంకోర్టు, రాజ్యాంగ ధర్మాసనం న్యాయమూర్తుల నియామక విధానాన్ని మార్చి తనకు అనుకూలురు అయిన వారికే ప్రాధాన్యమివ్వడం, మంత్రులను ఉత్సవ విగ్రహాలుగా చేయడం, సోషల్ మీడియా నియంత్రణ చట్టం, ప్రభుత్వ వ్యతిరేక వ్యాఖ్యలను సివిల్ కేసులుగా కాకుండా క్రిమినల్ కేసులుగా విచారించడం మొదలైనవి ఆయన అణచివేత చర్యలలో భాగంగా ఉన్నాయి. తొలుత పదకొండు సంవత్సరాలు ప్రధానమంత్రిగా, ఆ తరువాత అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న ఎర్డోగాన్ దేశంలోని అన్ని వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకోవడంలో క్రమంగా విజయం సాధిస్తున్నారు. ఇస్తాంబుల్ వీధులలో ఒకప్పుడు రొట్టెలు అమ్మిన ఎర్డోగాన్ ఒక ప్రజాస్వామ్య దేశాధినేతగా కాకుండ గతంలో తుర్కియే సామ్రాజ్యాన్ని ఏలిన సుల్తాన్ తరహాలో పరిపాలించడానికి మొగ్గు చూపుతున్నారు. ఇస్తాంబుల్‌లోని 1500 సంవత్సరాల వివాదస్పద కట్టడం హాజియా సోఫియా చర్చి–మస్జీదు తుట్టి లేపిన ఘనత ఎర్డోగాన్‌దే. ఆయన నిర్ణయం మేరకే గత వంద సంవత్సరాలుగా మ్యూజియంగా ఉన్న ఆ కట్టడాన్ని మళ్లీ మస్జీదుగా మార్చివేశారు. మెజారిటీ ప్రజల అకాంక్షను నెరవేర్చినట్లుగా చెప్పడం ద్వారా ఆయన తన స్థానాన్ని పదిలపరచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. తుర్కియే సుప్రీంకోర్టులో తన అనుకూల న్యాయమూర్తుల సహాయంతో ఆ వివాదాస్పద కట్టడాన్ని మస్జీదుగా మార్చివేశారు. కుర్దీ వేర్పాటువాదులను నియంత్రించడానికి సిరియా సరిహద్దులోని అఫ్రీన్ భాగాన్ని అక్రమించడం, మరో పొరుగు దేశం గ్రీసుతో తరుచుగా కయ్యానికి దిగి గతంలో ఎవరు చేయనిది తానే చేస్తున్నానని ప్రచారం చేసుకోవడం ద్వారా ఎర్డోగాన్ రాజకీయ లబ్ధి పొందుతున్నారు. వాస్తవానికి ఆయనకు ముందున్న పాలకులు కూడా సరిహద్దు ప్రాంతాల్లోని కుర్దీ వేర్పాటువాదులపై గట్టి సైనిక చర్యలు తీసుకున్నారు. అయితే రాజకీయ లబ్ధికి ప్రచారం చేసుకోలేదు. నాటోలో కీలక సభ్య దేశమైన తుర్కియేకు అనాదిగా దౌత్య నీతి మెళకువలు బాగా తెలుసు. తరచుగా విదేశీ పర్యటనలు చేసే ఎర్డోగాన్, ఆ పర్యటనల నుంచి స్వదేశంలో రాజకీయ ప్రయోజనం సాధించడానికి ఆసక్తి చూపుతారనే ఆరోపణలు ఉన్నాయి. ఖతర్– గల్ఫ్ వివాదంలో కాలు దూర్చడం మొదలు బర్మాలోని రొహింగ్యా ముస్లిం శరణార్థులను సందర్శించడం వరకు ప్రతిదీ ఆయన స్వదేశంలోని రాజకీయ కోణంతో చేస్తారు. వ్యక్తిగతంగా తన ప్రతిష్ఠను పెంపొందించుకోవడమే కాకుండా ఆయన తుర్కియే దేశ ప్రతిష్ఠను కూడ ఇనుమడింపచేశారనడంలో ఎలాంటి సందేహం లేదు. నూరిపోస్తున్న ఇస్లామిక్ వాదానికి తోడుగా అదే ప్రాతిపదికన పెరిగిపోతున్న జాతీయవాదంతో ఎర్డోగాన్ తనను ప్రశ్నించిన ప్రతీ ఒక్కరి నోరు మూయిస్తున్నారు. ఆయన దెబ్బకు దేశంలో ప్రతిపక్షాలన్నీ బలహీనపడ్డాయి. తుర్కియేను అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్ళడంలో ఎర్డోగాన్ విఫలమవుతున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ దిగజారిపోతోంది. ద్రవ్యోల్బణం 37శాతానికి పెరిగింది. దేశ కరెన్సీ అయిన లీరా అమెరికన్ డాలర్ విలువలో 44 శాతానికి క్షీణించింది. నిరుద్యోగం విలయతాండవం చేస్తోంది. భూకంప బాధితుల పునరావాస, సహాయక చర్యలను ఆశించిన స్థాయిలో చేపట్టలేదనే విమర్శలు ఉన్నా ఎర్డోగాన్ మళ్లీ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించారు. విచిత్రమేమిటంటే, కరుడుగట్టిన ఇస్లాంవాదిగా ప్రాచుర్యం పొందిన ఎర్డోగాన్‌తో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యక్తిగతంగా సత్సంబంధాలు ఉన్నాయి. కశ్మీర్ అంశంపై ఎర్డోగాన్ తీవ్ర వ్యాఖ్యలు చేసినా ఆయనతో మోదీ స్నేహం యథావిధిగా కొనసాగుతుంది. మతాలు, ప్రాంతాలు, భాషలు వేరైతేనేమి మోదీ, ఎర్డోగాన్ పాలనా శైలుల మధ్య సారూప్యత బాగానే ఉన్నది.

# కరెన్సీ మారకపు రేటు - నిజ వేతనాలు



ఈ వాస్తవాన్ని అర్థశాస్త్రానికి సంబంధించిన చాలా పాఠ్యగ్రంథాలు ఎక్కడా చెప్పవు. సాధారణంగా ఆ పుస్తకాలను బూర్జువా అర్థశాస్త్ర కోణం నుండే రాస్తారు. అందులో చిత్రించే పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ నమూనా వాస్తవంలో ఎక్కడా ఉనికిలో ఉండదు. ఇక్కడ మౌలికమైన విషయం ఏమంటే ఏ ఆధునిక ఆర్థిక వ్యవస్థలోనైనా, సరుకుల ధరలను బడా కార్పొరేట్ సంస్థలు నిర్ణయిస్తాయి. తాము ఇన్‌పుట్స్ నిమిత్తం చేసిన ఖర్చుకు అదనంగా తమ లాభాన్ని కలిపి ఆ ధరలను నిర్ణయిస్తాయి. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో వాణిజ్య లోటును తగ్గించడానికి ఒకానొక దేశం తన కరెన్సీ మారకపు విలువను తగ్గించుకుంటే, దాని పర్యవసానంగా కార్మికుల నిజవేతనాలు అనివార్యంగా పడిపోతాయి. ఈ వాస్తవాన్ని చాలామంది ఆర్థిక నిపుణులు సైతం గ్రహించడం లేదు. ఇక మామూలు ప్రజానీకానికి అవగతం అయ్యే పరిస్థితి ఎక్కడుంటుంది? ఒక పెట్టుబడిదారీ వ్యవస్థ తన వాణిజ్యంలో ఎగుమతులకు, దిగుమతులకు మధ్య ఉన్న తేడాను తగ్గించుకోవాలంటే ఎగుమతులను బాగా పెంచాలి. అందుకోసం అంతర్జాతీయ మార్కెట్‌లో తను పోటీ పడగల సామర్థ్యాన్ని పెంచుకోవాలి. అందుకోసం తన సరుకుల విలువను తగ్గించుకోవాలి. అంటే తన కరెన్సీ మారకపు రేటును తగ్గించుకోవాలి. దాని వలన పెట్టుబడిదారులు నష్టపోకుండా ఉండాలంటే దేశంలో కార్మికుల నిజవేతనాల స్థాయిని తగ్గించాలి. ముందు కరెన్సీ మారకపు రేటును తగ్గిస్తే అప్పుడు అది కార్మికుల నిజ వేతనాలను కుదించడానికే దారి తీస్తుంది.. ఈ వాస్తవాన్ని అర్థశాస్త్రానికి సంబంధించిన చాలా పాఠ్యగ్రంథాలు ఎక్కడా చెప్పవు. సాధారణంగా ఆ పుస్తకాలను బూర్జువా అర్థశాస్త్ర కోణం నుండే రాస్తారు. అందులో చిత్రించే పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ నమూనా వాస్తవంలో ఎక్కడా ఉనికిలో ఉండదు. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ అంటే కొన్ని మార్కెట్ల సమూహంగా ఆ గ్రంథాలు పరిగణిస్తాయి. ఆ మార్కెట్లలో ధరలు పెరిగితే సరుకులకు ఉండే అదనపు డిమాండ్ తగ్గుతుంది అని చెప్తారు. విదేశీ మారకానికి సంబంధించిన మార్కెట్‌ను సైతం వారు ఆ విధంగానే చూస్తారు. ఆ మార్కెట్‌లో విదేశీ కరెన్సీకి ఎక్కువ డిమాండ్ ఉంటే దానిని తగ్గించడానికి మన దేశీయ కరెన్సీ మారకపు రేటును తగ్గించడం పరిష్కారం అని చెప్తారు. మన కరెన్సీ మారకపు రేటును తగ్గించడం అంటే విదేశీ కరెన్సీ మారకపురేటును పెంచడమే ఔతుందని, ఆ విధంగా విదేశీ కరెన్సీ మారకపు రేటు గనుక పెరిగితే ఆటోమేటిక్ గా ఆ విదేశీ కరెన్సీకి డిమాండ్ తగ్గిపోతుందని వారు చెప్తారు. అప్పుడు వాణిజ్య లోటు కూడా తగ్గుతుందని చెప్తారు. ఈ విశ్లేషణ యావత్తూ లోపభూయిష్టంగా ఉంది. చాలా దేశాల ఆర్థిక వ్యవస్థలకు చమురు, సహజ వాయువు వంటి ముడి పదార్థాలు దిగుమతుల ద్వారా రావలసి వుంటుంది. చమురు ఉత్పత్తి చేసే దేశాలకు తమ వద్ద పండని ఇతర ముడి పదార్థాలు దిగుమతుల ద్వారానే లభిస్తాయి. అలా దిగుమతుల ద్వారా సమకూరిన ముడి పదార్థాలకు దేశీయంగా లభించే ఇతర ముడి పదార్థాలను, కార్మికుల శ్రమను కూడా జత చేస్తే అవి మొత్తం పరిశ్రమకు అవసరమైన ఇన్‌పుట్ అవుతుంది. అన్ని పెట్టుబడిదారీ దేశాలలోనూ, సరుకుల ధరలను నిర్ణయించేటప్పుడు ఈ ఇన్‌పుట్‌కు అవసరమైన ఖర్చును లెక్కించి దానికి అదనంగా తమ లాభాన్ని జోడిస్తారు. ఇది గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థకు వర్తిస్తుంది. బడా పారిశ్రామిక గుత్త సంస్థలన్నీ ఈ విధంగానే తమ సరుకుల ధరలను నిర్ణయించి, ఆ రేటుకు తమ సరుకులను అమ్మితే ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి ఆమేరకు తమసరుకులను ఉత్పత్తి చేస్తారు. పెట్టుబడిదారీ విధానం మొదటి నుంచీ ఇదే మాదిరి పద్ధతిలో నడిచేదని కొందరు వాదిస్తూంటారు. మరికొందరు సాంప్రదాయ పెట్టుబడిదారీ ఆర్థిక శాస్త్రంలో స్వేచ్ఛాయుతమైన పోటీ నెలకొని వుండి, సరుకుల రేట్లను మార్కెట్‌లో ఉండే పోటీయే నిర్ణయిస్తుంది తప్ప వ్యక్తులు నిర్ణయించరు అని చెప్తారు. ఐతే ఇక్కడ ఈ చర్చ ప్రస్తుతానికి పక్కన పెడదాం. ఇక్కడ మౌలికమైన విషయం ఏమంటే ఏ ఆధునిక ఆర్థిక వ్యవస్థలోనైనా, సరుకుల ధరలను బడా కార్పొరేట్ సంస్థలు నిర్ణయిస్తాయి. తాము ఇన్‌పుట్స్ నిమిత్తం చేసిన ఖర్చుకు అదనంగా తమ లాభాన్ని కలిపి ఆ ధరలను నిర్ణయిస్తాయి. ఇప్పుడు ఒక కరెన్సీ విలువను 10 శాతం మేరకు తగ్గించారనుకుందాం. అప్పుడు దిగుమతి చేసుకున్న విదేశీ సరుకుల విలువ ఈ దేశంలో 10 శాతం మేరకు పెరుగుతుంది. ఆ సరుకులను ఇన్‌పుట్స్‌గా వాడి చేసే ఉత్పత్తుల విలువలో ఆ మేరకు (దిగుమతి చేసుకున్న సరుకులను వాడిన టమేరకు) 10 శాతం పెరుగుదల ఉంటుంది. కార్మికుల నిజవేతనాలు యథాతథం గా కొనసా గాలంటే అప్పుడు ఆ వేతనాలు డబ్బు రూపంలో (ప్రస్తుత డబ్బు విలువ ప్రకారం) 10 శాతం పెరగాల్సి వుంటుంది. అప్పుడు ఆ సరుకుల ధరలు కూడా స్థానికంగా 10 శాతం మేరకు పెరుగుతాయి. అటువంటప్పుడు కరెన్సీ విలువను 10 శాతం తగ్గించినందువలన వాణిజ్య లోటులో ఏ విధంగానూ మార్పు ఉండదు. కరెన్సీ విలువ 10 శాతం మేరకు తగ్గి, దాని పర్యవసానంగా సరుకుల దేశీయ ధరలు 10 శాతం పెరిగినప్పుడు విదేశీ మారకంలో ఆ సరుకుల ధరలు ఏ మార్పూ లేకుండా యథాతథంగా ఉంటాయి. అప్పుడు ఎగుమతులలో పెరుగుదల ఏమీ ఉండదు. సరుకుల ధరలు విదేశీ కరెన్సీలో తగ్గితేనే వాటి ఎగుమతులు పెరిగే అవకాశం ఉంటుంది. అదే మాదిరిగా కరెన్సీ విలువ 10 శాతం తగ్గిన ఫలితంగా దేశీయ ధరలు 10 శాతం పెరిగితే, అప్పుడు దిగుమతి చేసుకునే విదేశీ సరుకుల ధరలు కూడా 10 శాతం పెరుగుతాయి. అదే సమయంలో ఇతర స్థానిక సరుకుల ధరలు కూడా 10 శాతం పెరుగుతాయి. అందుచేత దిగుమతులు తగ్గిపోవడం అనేది జరగదు. అంటే నిజవేతనాల విలువలు యథాతథంగా కొనసాగినంత కాలం, కరెన్సీ మారకపు రేటును తగ్గించినందువలన ఎగుమతులు పెరిగేది ఏమీ ఉండదు, అదే విధంగా దిగుమతులు తగ్గేదీ ఏమీ ఉండదు. వాణిజ్యలోటు అంతకు మునుపు ఏ విధంగా ఉండిందో, అదే మోతాదులో ఇప్పుడూ కొనసాగుతుంది. అందుచేత కరెన్సీ మారకపు రేటు తగ్గించినందువలన వాణిజ్యలోటు తగ్గాలి అంటే, అందుకు ఎగుమతులు పెరగాలి. అంటే తప్పనిసరిగా దేశీయ సరుకుల ధరలు (దేశీయ కరెన్సీలో) పెరగకుండా యథాతథంగా కొనసాగాలి. అవి అలా కొనసాగాలి అంటే కార్మికులకు చెల్లించే వేతనాలు (అప్పటి డబ్బు రూపంలో) పెరగకుండా యథాతథంగా కొనసాగాలి. అంటే వాటి నిజవేతనాల విలువ తగ్గాలి. ఇదెలాగో చూద్దాం. వాణిజ్య లోటును తగ్గించడానికి కరెన్సీ మారకపు రేటును 10 శాతం తగ్గించారు అనుకుందాం. దాని వలన ప్రయోజనం ఉండాలంటే దేశీయంగా ధరలు 10 శాతం పెరిగితే ఏ ప్రయోజనమూ ఉండదు (ఈ విషయాన్ని ముందే వివరించాను). కనుక దేశీయంగా సరుకుల ధరలలో పెరుగుదలను అంతకన్నా తక్కువ మోతాదులో, ఉదాహరణకి 7 శాతం మేరకు పరిమితం చేయవలసి వుంటుంది. ఏదైనా సరుకు తయారీకి అయ్యే ఖర్చులో రెండు భాగాలు ఉంటాయి. మొదటిది దాని తయారీలో వినియోగించబడిన కార్మికుల శ్రమకు అయ్యే ఖర్చు, రెండవది, ఆ సరుకు తయారీలో ఉపయోగించిన విదేశీ ఇన్‌పుట్స్ ఖర్చు (సరుకు తయారీలో దేశీయంగా లభించే ఇన్‌పుట్స్ కూడా ఉంటాయి. ఐతే వాటి ధరలు సరుకు అంతిమంగా అమ్ముడు పోయే రేటు ఏ మేరకు పెరుగుతుందో ఆ నిష్పత్తిలోనే పెరుగుతాయి గనుక వాటిని ఇక్కడ పరిగణనలోకి తీసుకోనవసరం లేదు). సరుకు తయారీలో వాడే విదేశీ ఇన్‌పుట్స్ ధర 10 శాతం పెరుగుతుంది. కాబట్టి కార్మికుల శ్రమకు 7 శాతం కన్నా తక్కువ ఖర్చు అయినప్పుడే సరుకు అంతిమ ధరను 7 శాతానికి పరిమితం చేయడం సాధ్యపడుతుంది. అందుచేత కార్మికులకు డబ్బు రూపేణా చెల్లించే వేతనాలలో పెరుగుదలను 5 శాతానికే పరిమితం చేయవలసి వుంటుంది. ధరలు 7 శాతం పెరిగి కార్మికుల వేతనాలు 5 శాతం మాత్రమే పెరగడం అంటేనే వారి నిజ వేతనాలు తగ్గిపోవడం. కరెన్సీ మారకపు రేటును తగ్గించడం ద్వారా అటు విదేశీ వాణిజ్య లోటు తగ్గాలని, ఇటు కార్మికుల నిజ వేతనాలు పడిపోకుండా యథాతథంగా కొనసాగాలని అనుకుంటే అందుకు ఒకటే మార్గం ఉంది. పెట్టుబడిదారులు తమ లాభాలను తగ్గించుకోవడమే ఆ మార్గం. కాని పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడిదారులు తమ లాభాలను తగ్గించుకోవడం అనేది జరగని పని. కాబట్టి కరెన్సీ మారకపు రేటును తగ్గించడం అంటే కార్మికుల నిజవేతనాలను తగ్గించడమే. ఆ విధంగా తమ నిజవేతనాలు తగ్గినా కార్మికులు ఆ చర్యను ప్రతిఘటించేంత బలంగా లేరనుకుందాం. అప్పుడు వాణిజ్యలోటు తగ్గాలి కదా. కాని గ్యారంటీగా వాణిజ్య లోటు తగ్గుతుందని చెప్పలేం. వాణిజ్య లోటు తగ్గాలంటే దేశీయంగా ఉపాధికల్పన పెరగాలి, దేశీయంగా ఉత్పత్తి పెరగాలి. ఆ విధంగా పెరిగిన ఉత్పత్తిని అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మి మన వాణిజ్య లోటును తగ్గించుకోవడం జరగాలి. మన దేశంలో ఉత్పత్తి పెరిగి అది అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్ముడుపోవడం అంటే వేరే ఏవో దేశాలలో ఉత్పత్తి అయిన సరుకు ఆ మేరకు అంతర్జాతీయ మార్కెట్ లో అమ్ముడుపోకుండా ఉండడం. అంటే అంతర్జాతీయ మార్కెట్ లో ఇతర దేశాల వాటా తగ్గి మన దేశ వాటా పెరిగినప్పుడే మన వాణిజ్య లోటు తగ్గుతుంది. దానికి ప్రతిస్పందనగా ఆ దేశాలు కూడా తమ తమ కరెన్సీల మారకపు రేట్లను తగ్గించుకుంటే అప్పుడు ఏమౌతుంది? మళ్ళీ వాణిజ్య లోటు మొదటికే వస్తుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడుతున్న దేశాలు తమ తమ కరెన్సీ మారకపు రేట్లను తగ్గించుకుంటే అప్పుడు ఆ యా దేశాలలోని కార్మికుల నిజ వేతనాలు కూడా పడిపోతాయి. దేశంలో ఆదాయాల పునఃపంపిణీ జరిగి కార్మికుల ఆదాయాలు పెరిగే విధానాలను ప్రభుత్వాలు చేపట్టకుండా, తద్వారా దేశీయంగా కొనుగోలుశక్తిని పెంచకుండా కేవలం కరెన్సీ మారకపు రేటును తగ్గించడానికే పరిమితం అయితే కార్మికుల శ్రమను మరింత చౌకగా పిండుకోవడం తప్ప వేరేమీ జరగదు. ఒకానొక దేశం కరెన్సీ మారకపు రేటును తగ్గించి తద్వారా అంతర్జాతీయ మార్కెట్ లో తన ఉత్పత్తులను మరింత ఎక్కువగా అమ్ముకోడానికి, తద్వారా వాణిజ్యలోటు తగ్గించుకోడానికి ప్రయత్నించి ఆ క్రమంలో తన దేశంలో మరింత ఎక్కువమందికి ఉపాధి కల్పించడానికి ప్రయత్నించడం అంటే పొరుగుదేశాలను మరింత వెనక్కినెట్టి తాను ముందుకు పోవాలన్న ప్రయత్నమే. ఈ మాదిరి విధానాన్ని అమలు చేసిన పెట్టుబడిదారీ దేశాలలో అదనంగా ఉద్యోగాలు ఎక్కడా కల్పించడం అన్నది జరగలేదు కాని అక్కడి కార్మికుల నిజవేతనాలు మాత్రం పడిపోయాయి. అక్కడితో ఇది ఆగదు. కొన్ని సందర్భాలలో నిజవేతనాలు పడిపోయినందు వలన కార్మికుల కొనుగోలు శక్తి తగ్గిపోయి, దేశం మొత్తం మీద డిమాండ్ తగ్గిపోతుంది. అప్పుడు సరుకుల ఉత్పత్తి తగ్గుతుంది. దాని పర్యవసానంగా ఆ సరుకుల తయారీలో పనిచేసే కార్మికులు ఉపాధి కోల్పోతారు. ఆ విధంగా పొరుగు దేశాలను వెనక్కి నెట్టి తాను మాత్రం ముందుకు పోవాలన్న తాపత్రయం ప్రదర్శించే పెట్టుబడిదారీ దేశాలన్నీ అంతకు మునుపు ఉన్న స్థితి కన్నా ఇంకా కిందకి దిగజారిపోతాయి. పెట్టుబడిదారీ విధానం ఎంత అర్థం లేనిదో దీనిని బట్టి విదితమౌతుంది. ఈ మాదిరి అనుభవాలు 1930 దశకంలో చాలా ఉన్నప్పటికీ, వాటినుండి నేర్చుకోకుండా ఇప్పుడు మళ్ళీ డాలర్ మారకపు రేటును తగ్గించి అమెరికన్ ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా చేయాలన్న డిమాండ్ అమెరికాలో వినవస్తోంది.

## కాల జ్ఞానం




ఎన్నేళ్ళు ఎన్ని ఎన్నికలు జరిపినా
ఏ కార్పొరేట్ల పార్టీ అధికారం చేపట్టినా
కష్టజీవుల కడుపు సంచిని సగం కత్తిరించి
సగానికే 'సంక్షేమం' లేపనం రాశారు
అమ్మ భారతికి అబద్ధాల హారతులిస్తూ
గద్దెలన్నీ పెట్టుబడులకు కాపలాలు కాశాయి
నిజాలను ఎంత లోతులో పాతి పెట్టినా
అవి మొలకెత్తకుండా ఎంత కాలం
ఆపగలరు?
నిజం ... నిజమే చెబుతున్నా
ఎన్ని అరచేతులు అడ్డుపెట్టినా
కలకాలం సాగదు
ఈ పెట్టుబడుల కోలాటం
పండరి భజనల కులుకు నృత్యం
కాలం కడుపు
సోషలిజాన్ని ప్రసవించిన రోజు
కష్టజీవులు కిరీటాలతో వస్తారు
వృత్తిదారులు కొత్త దుస్తులు ధరిస్తారు

మధ్య తరగతి
మంగళ వాయిద్యాలు వాయిస్తుంది
వ్యాపార వర్గాలు
పూల రథాలతో స్వాగతిస్తాయి
ఇది తట్టుకోలేక కార్పొరేట్లు
కత్తులతో తలలు నరుక్కు చస్తారు
సూర్యుడు మండే ఎండతో
తెగిపడిన తలలకు చితులు వెలిగిస్తాడు
కాలం దొర్లి కొత్త వ్యవస్థలో కొలువు
దీరుతుంది

**– ఉన్నం వెంకటేశ్వర్లు**

## ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న ముదునూరి



నరసాపురం, మే 31 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం ఎల్.బీ చర్ల గ్రామంలో శ్రీ పార్వతీ సోమేశ్వరస్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. 2 వందల సంవత్సరాలు చరిత్ర కలిగిన శ్రీ పార్వతీ సోమేశ్వరస్వామి పురాతన ఆలయం స్థానంలో నూతన ఆలయ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నరసాపురం మండలం పసలదీవి గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో వేములదీవి వెస్ట్ గ్రామంలోని వైభవ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్, వైసిపి మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, తిరుమాని నాగరాజు, గుబ్బల భాను, అయ్యగారి కృష్ణమోహన్, కంచర్ల రామకృష్ణ, సంగాని వడ్డికాసులు, గుబ్బల మోహన్ రావు, సంగాని బాబురావు, పులపర్తి త్రిమూర్తులు, కొట్టు ఏడుకొండలు, పులపర్తి రంగారావు, కొట్టు వెంకట్రావు, మామిడిశెట్టి శ్రీను, కాండ్రేకుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 331 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట మే 31 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో గత 331 రోజులుగా మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగో పాల్ తాతయ్య ఆధ్వర్యంలో పేదలకు ఆహారాన్ని అం దించే గొప్ప ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమాన్ని నిర్వి రామంగా కొనసాగిస్తూ వస్తున్నారు అదే క్రమంలో బు ధవారం రోజు కూడా అన్నదానాన్ని కొనసాగించారు బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృ ష్ణ, పద్మనాభుని కుటుంబరావు ఆధ్వర్యంలో ప్రారం భించారుఈ కార్యక్రమంలో కొర్రకూటి సైదులు, గుంజ నరసయ్య, ఆనంద్ విహార్ రవి, షేక్ అక్బర్, నరి, సూ రా సతీష్, పొట్టబత్తిన రాము, మానికొండ శ్రీనివాస్, కుంభ కోటి, సర్వేపల్లి శ్రీనివాస్, వేట వెంకయ్య, ప్రసా ద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు నాయకులు.

## విద్యార్థులు పుస్తకాలు ఎక్కువగా చదవాలి



నరసాపురం, మే 31 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని బుధవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం శేఖర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాలబాలికలను ఉ ద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయంలో సభ్యులుగా చేరి పుస్తకాలు ఎక్కువగా చదవడం ద్వారా విజ్ఞానవంతులు కావాలని తద్వారా దేశానికి పట్టుకొమ్మలుగా మారాలని సూచించారు. విజ్ఞాన శిబిరంలో విద్యార్థుల సంఖ్య బాగున్నదని నిష్ణాతులైన ఉద్యోగులు, అధ్యాపకులు ప్రముఖ వ్యక్తులచే వివిధ అంశాలలో బాలబాలికలకు జ్ఞానాన్ని పంచుతూ మంచి విజ్ఞానాన్ని వారికి అందిస్తున్నారని ఆయన అభినందించారు. విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్న లైబ్రేరియన్ కుమారి కృషి ఎంతగానో అభినందనీయమని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసారు. శాస్త్రవేత్త సుబ్బారావు నీతి కథలు, ఉ పాధ్యాయుడు గెల్లి శ్రీనివాస్ యోగా క్లాసులు, ఉపాధ్యాయుడు సిహెచ్ శ్రీనివాస్ తెలుగు టూ ఇంగ్లీష్ క్లాసులు, చిత్రకారుడు తోట శ్రీనివాస్ చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ నాగలక్ష్మి, మ్యాథ్స్ క్రాఫ్ట్ జీవన్ కుమార్, డాన్స్ క్లాస్ రాజు బాల బాలికలకు శిక్షణ ఇచ్చారు.

## క్రికెట్ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు




కంచికచర్ల మే 31 ప్రజా పాలన ప్రతినిధి గ్రామ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా స్థాయి జై భీమ్ శ్రీనివాస్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫై నల్ మ్యాచ్ కు హాజరై విజేతగా నిలిచిన జట్టుకు బ హుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక అభివృద్ధిని శారీరక అభివృద్ధిని ఐక్యతను చాటడానికి బాగుగా ఉపయో గితాయని ఆయన అన్నారుయువత లో ఐక్యత పెం పొందించే విధంగా ఇంత మంచి టోర్నమెంట్ నిర్వ హించిన నిర్వహణ కమిటీ సభ్యులను, జిల్లా నలు మూలల నుండి వచ్చి పాల్గొన్న క్రీడాకారులకి శుభా కాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఆనంద్ హిజ్రాను పథకం ప్రకారమే హత్యచేసారు: ఏఎస్పీ ఖాదర్ భాషా

అమలాపురం మే31 ప్రజాపాలన ప్రతినిధి :హిజ్రా హత్య కేసులో నిందితులు అరెస్ట్ చేసినట్లుఏఎస్పీ ఖాదర్ భాషా బుధవారం అమలాపురం లో మీడియా ముందు వెల్లడించారు. ఆమె తమను మానసికంగా గేలి చేసిందన్న కక్షతో క్రూరంగా చంపినట్లు పోలీస్ అధికారులు ముందు నిందితులు ఒప్పుకున్నారు. వివరాలు లోకి వెళ్లితే: బుధవారం అమలాపురం ఎస్పీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఖాదర్ భాషా ఈ వివరాలను వెల్లడించారు. ఈ నెల 13 తేదీ రాత్రి ఆలమూరు మండలం జొన్నాడ గ్రామ శివారు ఎన్ హెచ్ 216ఎ రహదారిని ఆనుకొని పంటకాలువ లో ధవళేశ్వరం గ్రామానికి చెందిన మరపట్ల ఆనంద్, ఆనంది అను హిజ్రాను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు పదునైన ఆయుధంతో చంపినట్లు తమ సిబ్బంది కి సమాచారం వచ్చిందని ఏఎస్పీ




భాషా తెలిపారు. శరీరం అంతా గాయపరచి, పీక, మెడ కోసివేసి చంపి పడవేసినట్లు చుట్టుప్రక్కల వారి ద్వారా విషయం తెలుసు కొన్న ఆనంది గురువు అయిన ధనాల మందాకిని, ఆలమూరు పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేసింది. దీనిపై ఆలమూరు ఎస్ఐ కేసు నమోదుచేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ ఆదేశాల మేరకు కొత్తపేట డియస్పీ కెవి రమణ పర్యవేక్షణలో, రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.రజని కుమార్ దర్యాప్తు చేపట్టారని భాషా వివరించారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానమును ఉపయోగించి, ఆనంది తో పరిచయం ఉన్న కేతా భరత్ వెంకట సుధీర్, పెద్దకెతాను, అతని స్నేహితులు అయిన వీలు కళ్యాణ్, పెద్ద కల్లి, సింగంపల్లి కార్తికేయ, సింభ ,సోనూ అనువార్లను విచారించగా హత్య బండారం బయటపడిందన్నారు. ఈ నెల మే 12 వ తేదీ రాత్రి కేతా భరత్ వెంకటసుధీర్, స్నేహితులు సింగంపల్లి, సోనూ కలిసి ఆనంది(హిజ్రా) ని వాళ్ళ సుజుకీ యాక్సిస్ 125 మోటార్ సైకిల్ పై వేమగిరి సెంటర్ నందు ఎక్కించుకొని, తర్వాత మద్యం కొనుక్కొని జొన్నాడ శివారు పంటకాలువ వద్దకు తీసుకు వెళ్లారు. బాగా మద్యం సేవించుచుండగా, ఇంతలో పెద్ద కేత మరొక స్నేహితుడు అయిన వీలు కళ్యాణ్ (కల్లి ) ఫోన్ చేయగా తనని కూడా అక్కడకు రప్పించుకొని, పెద్ద కల్లీ కూడా మద్యం తాగిన తర్వాత, సదరు ఆనంది(హిజ్రా), పెద్ద కేతా గురించి తప్పుడు గా ప్రచారం చేస్తుందనే కోపంతో ముందుగా కేతా భరత్ తన వద్ద ఉన్న బటన్ నైఫ్ తో ఆనంది నడుము మీద పొడిచాడు. సోనూ కాళ్ళు పట్టుకోగా, పెద్దకేతా వద్ద ఉన్న బటన్ నైఫ్ ని కల్లీ లాక్కొని మెడ వెనుక కుడి, ఎడమ భాగాలలో కోసి వేయగా, సోనూ బీర్ బాటిల్ తో తల మీద కొట్టడంతో ఆనంది చనిపోయినదని ఏ ఎస్ పి తెలిపారు. ముగ్గురూ ఆనంది ని పక్కనే ఉన్న పంట బోదే లోనికి నెట్టివేశారు. అప్పటికి ఆనంది (హిజ్రా) కొన ఊపిరితో కదులుతూ ఉండటంతో అది గమనించిన కల్లీ ఇది (ఆనంది) బ్రతికి ఉంటే మళ్ళీ వాళ్లందరికి ఇబ్బంది అవుతుందనే ఉద్దేశముతో కల్లీ పంట బోదే లోనికి దిగి ఆమె మెడను వెనుకకు లాగి తన చేతిలో ఉన్న బటన్ కత్తి తో ఆనంది (హిజ్రా) పీకను కసితీరా కోసివేసాడు. ఆనంది(హిజ్రా) అక్కడికక్కడే చనిపోవడంతో ముగ్గురూ అక్కడ నుండి పరారీ అయ్యారని భాషా వివరించారు. నిందితులు ముగ్గురూ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి హత్య చేయడానికి ఉపయోగించిన బటన్ నైఫ్ ని, ఎనిమిది వందల రూపాయల నగదు, సుజుకీ యాక్సిస్ 125 మోటార్ సైకిల్, ఒక సిడి డీలక్స్ మోటార్ సైకిల్ స్వాదినపరచుకున్నామన్నారు. ముగ్గురు నిందితుల్లో కేతా పై గతంలో హత్య కేసు ఉందన్నారు.

## అమలాపురం లో రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిలు మెరుపు దాడులు

అమలాపురం మే31 ప్రజాపాలన ప్రతినిధి: విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ డా. రవి శంఖర్ అయ్యన్నార్, ఐ.పి.ఎస్., ఆదేశాల మేరకు ఇంచార్జ్ ఎస్.పి. శ్రీ కె.కుమార్, ఆద్వర్యంలో విజిలెన్స్ అధికారులు మూడు బృందములుగా ఏర్పడి వ్యవసాయ శాఖ, లీగల్ మెట్రాలజి అధికారులతో కలిసి సంయుక్తముగా కాకినాడ, తూర్పు గోదావరి మరియు డా.బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలలో సంయుక్తముగా విత్తనముల దుకాణలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా డా బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం పట్టణంలోని శ్రీ చైతన్య విత్తనముల దుకాణంను తనిఖీ చేసారు. ఈ తనిఖీ లో బాగంగా విజిలెన్స్ అధికారులు ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేకపోవుట మరియు స్టాక్ రిజిస్టర్, బిల్ పుస్తకములు నిర్వహించకపోవుట చేత మండల వ్యవసాయ అధికారి, అమలాపురం వారు సదరు షాపు పై 6-ఏ క్రింద కేసు నమోదు చేసి సుమారు రూ 24,260/- లు విలువ గల 3.74 క్వింటాళ్ళ జనుము, పిల్లిపెసర విత్తనములను సీజ్ చేసియున్నారు.అంతేకాకుండా మరియు సుమారు రూ 53,497/- లు విలువ గల సుమారు 6.94 క్వింటాళ్ళ వరి, మినుము విత్తనముల అమ్మకమును నిలుపుదల చేసారు. ఈ తనిఖిలలో కార్యాలయ ఇన్స్పెక్టర్ లు సత్యకిషోర్, తహశీల్దార్ విజయ్ కుమార్ మరియు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 31 (ప్రజాపాలన ప్రతినిధి): స్థానిక 9వ వార్డు శ్రీనివాసనగర్ లోని వృద్ధాశ్రమం లో బుధవారం మధ్యాహ్నం టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు యువ శక్తి పట్టణ అధ్యక్షులు ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా కృష్ణ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలు గుర్తుచేసుకున్నారు. ఆయన లోటు తీర్చలేనిది అన్నారు.పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ బాబు మాట్లాడుతూమా హీరో కృష్ణ గారి విగ్రహా ఏర్పాటుకు సహకరించాలని ఎమ్మెల్యే గారిని కోరారు.కృష్ణ అభిమానులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అభిమానులు నిమ్మిశెట్టి శంకర్, షేక్.నబిబాజీ,లింగంగుంట్ల రాములు,ఏ.తిరుపతయ్య,షేక్.మస్తాన్ షరీఫ్,బి. కొండలరావు,టెంట్ కరిముల్లా భాయ్,కుక్కలపోలు,థామస్, పి.వెంకటరావు . వై.యస్.అర్.కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకులు సింధూకురి శ్రీనివాసరావు పాల్గోన్నారు.

## రాష్ట్రంలో చంద్రబాబు, గుడివాడలో రావి పాలన వచ్చేవరకు కృషి టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల

గుడివాడ : రాష్ట్రంలో ప్రజలకు ఉపయెగపడే చంద్రబాబు, గుడివాడలో అరాచకలను అరికట్టే రావి వెంకటేశ్వరరావుల పాలన వచ్చే వరకు ప్రతి టిడిపి కార్యక్రర్త కృషి చేయాలని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. బుధవారం టిడిపి మహిళా విభాగం, బిసి నాయకుల అధ్వర్యంలో టిడిపి అధినేత చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.



ఈ సందర్బంగా దింట్యాల మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు 2024 జరిగే ఎన్నికల్లో టిడిపి చేయబోయే కొన్ని ఎన్నికల మేనిఫెస్టో - పేజ్ -1ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ మేనిఫెస్టోను చూసిన వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకే టిడిపి నాయకులపై లేనిపోని విమర్శలు చేస్తునరన్నారు. రాష్ట్రం ప్రజలు చంద్రబాబు పాలన కోసం, గుడివాడలో కొడాలి నాని రక్షస పాలన చూసిన ప్రజలు రావి వెంకటేశ్వరరావు గెలపుకోసం ఎదురు చూస్తున్నరన్నారు. మహిళలకు నెలకు రూ.1,500, ఉ చితంగా 3 గ్యాసు సీలండర్లును, తల్లికి వందనంలో ఇంటిలోని ప్రతి విద్యార్థికి రూ.15వేలు, రైతన్నకు రూ.20వేలు యువతకు నెలకు చేయుతతోపాటు అనేక సంక్షేమ పథకలు అమలు చేయడం జరుగుతుందన్నారు. యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3వేల భృతిని అందజేస్తామని చంద్రబాబు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసి పాలతో క్షీరాభిషేకం చేయడం మా అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళ పట్టణ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు పోలాసి వాసు, శొంఠి రామకృష్ణ, తూము పద్మజా, బంటు రోజా, భోర శాంతి, మాదల సునీత, మాజ్జడ నాగరాజు, అంగడాల వీర్రాజు, మెరుగుమాల బ్రహ్మయ్య, అంగడాల శ్రీనివాసరావు, ఓలేటి రాము, నిమ్మగడ్డ శశికళా, కుందేటి ప్రసాద్, లోయ వాసు, శొంఠి అంజనేయులు, కోలవెన్ను గోపాలకృష్ణ, సి. హెచ్ దేవేద్రుడు, ఆదినారాయణ, పంచమర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వెనిగండ్ల అర్జున్‌రావు చిత్రపటానికి నివాళ్ళు అర్పించిన మాజీ మంత్రి దేవినేని



గుడివాడ : వెనిగండ్ల అర్జున్‌రావు సంతాప సభలో పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పిన్నమనేని వెంకటేశ్వరరావులు బుధవారం స్థానిక వికెఆర్ వివిఎన్బి ఇంజనీరింగ్ కళాశాల ఎదురు గల జీసస్ మిరాకిల్ చర్చి ప్రాంగణంలో వెనిగండ్ల పౌండేషన్ అధినేత టిడిపి నాయకలు వెనిగండ్ల రాము అధ్వర్యంలో జరిగిన సంతాప సభలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కేశినేని ఫౌండేషన్ అధినేత కేశినేని శివనాథ్ (చిన్ని)లు స్థానిక నేతలతో కలిసి అర్జున్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాలి వాన సృష్టించిన విధ్వంసంతో రోడ్డున పడిన బాధితుల వెంట ఆటో ఎక్కి ఆర్డిఓ ఆఫీస్ కు డా.చదలవాడ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 31 ( ప్రజాపాలన ప్రతినిధి): రొంపిచర్ల మండలం అలవాల గ్రామంలో ఎస్సీ కాలనీలో మంగళవారం గాలి వాన విధ్వంసం సృష్టించింది.గాలి వానతో గృహం ధ్వంసమై రోడ్డున పడిన బాధిత కుటుంబంతో కలిసి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆటోలో ఆర్టీవో ఆఫీస్ కు వెళ్లారు.గాలివాన విధ్వంసంతో పేద కుటుంబం వసతిని కోల్పోయారని ప్రభుత్వం గాలివాన బాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని డా.చదలవాడ అరవింద బాబు డిమాండ్ చేశారు.నరసరావుపేట ఆర్డిఓ ను కలిసి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డా.అరవింద బాబు వినతి పత్రం అందజేశారు.గాలి వాన అలవాలా ఎస్సీ కాలనీ లోని రేకులు గృహం ధ్వంసం అయిందన్నారు.కాకాని ఎర్ర బాబు,వెంకయమ్మ దంపతుల గృహం పూర్తిగా ధ్వంసం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.రేకుల ఇల్లు కూలిపోయి,12 బస్తాల ఒడ్లు,సామాన్లు చల్లా చెదుర అయిపోయని తెలిపారు.గాలివాన విధ్వంసానికి గృహాలు కోల్పోయి రోడ్డును పడిన బాధితులను రాజకీయాలను పక్కనపెట్టి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడియం కోటి సుబ్బారావు,గట్టుపల్లి సత్యనారాయణ,అత్తులూరి సుబ్బారావు,పొత్తూరి శ్రీనివాస్ రావు,బాషా,లక్ష్మయ్య,మోహన్ రావు తదితరులు ఉన్నారు.

# పురపాలక సంఘ కంపోస్ట్ యార్డులో నాలుగు కోట్లతో ఏర్పాటుచేసిన చెత్త వ్యర్థాల పునరుద్ధరణ యంత్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి :వైసిపి ప్రభుత్వం మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ కృషితో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రల్లో క్లస్టర్లు మరియు డంపింగ్ యార్డుల్లో ఏర్పాటు చేస్తున్న చెత్త వ్యర్థాల పునరుద్ధరణ యంత్రాల వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరగడమే కాకుండా, ప్రతి నగరంలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు నాలుగు కోట్లతో పురపాలక సంఘ డంపింగ్ యార్డులో ఏర్పాటుచేసిన చెత్త వ్యర్థాల పునరుద్ధరణ యంత్రానికో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే కొడాలి నాని



ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్యాధునిక యంత్ర పనితనాన్ని అధికారులు కొడాలి నానికు వివరించారు. పూర్తిస్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో గుడివాడలో ఏర్పాటుచేసిన వ్యర్థాల పునరుద్ధరణ యంత్రాల ద్వారా గుడివాడలో 20 ఏళ్ల డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. రెండు స్టేజీల ద్వారా చెత్త నుండి మూడు వేరువేరు మార్గాల ద్వారా ప్లాస్టిక్, ఐరన్ రాళ్లు, మట్టి ఇతర వ్యర్థాలు వేరువేరుగా బయటకు రావడంతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. యంత్రాల నుంచి సేకరించిన వ్యర్థాలను జిందాల్, తదితర పరిశ్రమలకు తరలిస్తామన్నారు. ఏడు నెలల వ్యవధిలో డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన 50వేల మెట్రిక్ టన్నుల చెత్త, లారీల ద్వారా బయటకు పోతుందన్నారు. ఆధునిక యంత్రాల పనితనం వల్ల చెత్త నిల్వ ఉండకుండా, ఏరోజుకా రోజు బయటకు పోవడంతో ఖాళీ అయిన ప్రాంతంలో పార్క్, గోడౌన్లు నిర్మిస్తామని ఇప్పటికే సంబంధిత ప్రతిపాదనలు రూపొందించామని, నిధులు కూడా సిద్ధంగా ఉన్నాయని ఎమ్మెల్యే కొడాలి నాని తెలియజేశారు. డంపింగ్ యార్డ్ వల్ల 20 ఏళ్లుగా వస్తున్న అనేక సమస్యలు, పరిసర ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నందివాడ మండలం వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ కొండపల్లి కుమార్ రెడ్డి, పురపాలక సంఘ డి.ఈ ప్రవీణ్, వెంకట రాజు, సానిటరీ ఎస్సై అప్పారావు, పురపాల సంఘం పబ్లిక్ హెల్త్ ,ఇంజనీరింగ్ అధికారులు, వ్యర్థాల పునరుద్ధరణ యంత్ర నిర్వహణ సంస్థ తరుణి అసోసియేట్స్ ప్రతినిధులు, డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంత నివాసితులు పాల్గొన్నారు.

# స్పీకర్ తమ్మినేనిని వెంటనే బర్త్ రఫ్ చేయాలి: గోనుగుంట్ల కోటేశ్వరరావు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మే 31 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం లోని స్థానిక మల్లమ్మ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పూదోట సునీల్ కలిసి చంద్రబాబు గారి పై స్పీకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు స్పీకర్ తమ్మినేని సీతారాం దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడిన మాటలు క్షమించరానివని అన్నారు. చంద్రబాబు కి కేంద్ర ప్రభుత్వం వారి భద్రత దృష్ట్యా జెడ్ ప్లస్ కేటగిరి భద్రతతో కూడుకున్న నాయకున్ని వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత, అనేక సార్లు జిల్లాలోకి వెళుతుంటే వెళ్లనీయకుండా నిర్బంధించిన సంగతి ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అరాచకాలు, దౌర్జన్యాలు, కూల్చటాలు, ప్రజలు నడిచే రహదారుల పై కూడా గోడలు కట్టి, నడవనీయకుండా చేసిన ఎన్నో సంఘటనలు ప్రజలు చూశారన్నారు. ఈ విషయాలన్నింటిని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్న చంద్రబాబు ని హతమార్చాలన్న దురుద్దేశంతో అనేక సార్లు రాళ్లు వేయటం, కుట్రలు చేయటం చూశామని, యర్రగుంటపాలెంలో సాక్షాత్తు రాష్ట్ర మంత్రి వీధి రౌడీ లాగా రాళ్లు వేయించిటంతో, జెడ్ ప్లస్ కేటగిరి సిబ్బంది కి గాయమైందన్నారు. ఇదంతా చూస్తుంటే మా దివ్యాంగుల దేవుడైన చంద్రబాబు గారిని హతమార్చటానికి కుట్రలు చేస్తున్నారని, దానిలో భాగమే సభాపతి స్థానాన్ని మరచిపోయి చంద్రన్న ను ఫినిష్ చేస్తాననడం రాష్ట్రంలోని మా దివ్యాంగులు కలత చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మా భవిష్యత్తుకు ఆయనే భద్రతా, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి, మా గుండెల్లో గుడి కట్టుకున్నారన్నారు. అటువంటి చంద్రబాబు గారిని రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్ కలిసి చంద్రబాబు ని హతమార్చాలని, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ఏదైతే మినీ మేనిఫెస్టో విడుదల చేశారో, దానిని ప్రజలందరూ స్వాగతించడం చూసి భరించలేక, చంద్రబాబు బ్రతికివుంటే మా ప్రభుత్వం రావటం కష్టమని, ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నార న్నారు. రాష్ట్ర డిజిపి వెంటానే స్పీకర్ మాటలను సుమోటోగా తీసుకోని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోని స్పీకర్ ని బర్త్ రఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు. బర్త్ రఫ్ చేయని పక్షంలో ప్రజా కోర్టులో, ప్రజలు మిమ్మల్ని శిక్షించి, చంద్రబాబు ని రక్షించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి చిలిముల దుర్గారావు, విభిన్న ప్రతిభావంతుల నాయకులు నూకల వెంకటేశ్వర్లు, అంజి నాయక్, భాషా, పాపిరెడ్డి, కొలిశెట్టి వెంకటేశ్వరరావు, సుభాని, నబి, వేణు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబరావు స్పూర్తితో కార్మిక ఉద్యమాలను తీవ్రతరం చేయాలి

**చిట్టి పాటి వెంకటేశ్వర్లు సిపిఐ (యం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి**




విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి:ఆటో కార్మికుల ఆత్మబంధువు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమించిన అమరుడు కామ్రేడ్ ఎల్ వి కుటుంబరావు పోరాట స్పూర్తితో కార్మిక వర్గం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న దాడికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ చిట్టి పాటి వెంకటేశ్వర్లు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, బుధవారం రోజు విజయవాడ నగరంలోని బాలోత్సవంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు, అమరుడు కామ్రేడ్ ఎల్.వి కుటుంబరావు ప్రథమ వర్ధంతి సభ జరిగింది, ఈ వర్ధంతి సభకు ఐయఫ్ టి యు నగర అధ్యక్షుడు కామ్రేడ్ కే రవీంద్ర అధ్యక్షత వహించారు, ముందుగా కామ్రేడ్ ఎల్వి కుటుంబరావు చిత్రపటానికి సిపిఐ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం వర్తించ సభకు హాజరైన వారందరూ లేచి నిలబడి రెండు నిమిషాలు మౌనం పాటించి కామ్రేడ్ కుటుంబరావుకు నివాళి అర్పించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాస్తూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 25 వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించారని, ఉత్తమ ఉత్తమ కార్మిక వర్గ పుత్రుడైన కామ్రేడ్ కుటుంబరావు పోరాట స్పూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు , ఇంకా ఈ వర్ధంతి సభలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం, రామకృష్ణ, ప్రగశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ విష్ణు, ఐయఫ్ టి యు రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ ఎన్ వి,కృష్ణ, పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ యు గనిరాజు,ఐ ఎఫ్ టి యు విజయవాడ నగర నాయకులు కామ్రేడ్ విగ్నేష్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు కామ్రేడ్ రమ, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎల్,సాహస, ప్రగతిశిల ఆటో కార్మిక సంఘం విజయవాడ నగర కార్యదర్శి కామ్రేడ్ ఆర్ కనకారావు,తదితరులు మాట్లాడారు

## క్షయకు నిక్షేపంగా వైద్యం అందిస్తున్న సత్తెనపల్లి గవర్నమెంట్ హాస్పిటల్

సత్తెనపల్లి.ప్రజాపాలన ప్రతినిధి: ఆరోగ్యాన్ని నిత్యం క్షయం చేస్తే క్షయ వ్యాధికి ఇప్పుడు నిక్షేపంగా పూర్తిస్థాయి వైద్యం లభిస్తోంది.లి మొండి క్షయ వ్యాధికి సైతం నయం చేయగల ఔషధాలు వైద్యం ప్రభుత్వం అందుబాటులోకి




తీసుకొచ్చింది. దీనికి తోడుగా రాష్ట్రంలోనే పల్నాడు జిల్లాలో లితొలిసారిగా 350 మంది వ్యాధిగ్రస్తులకు పోషకాహారంతో కూడిన ఎనిమిది రకాల నిత్యావసర సరుకుల కిట్టును పల్నాడు జిల్లా కలెక్టర్ లోతాటి శివశంకర్‌లి ప్రత్యేకంగా దాతల సహకారం తో అందిస్తున్నారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల నుంచి టీబీ వ్యాధిగ్రస్తులకి అధునాతనమైన నిర్ధారణ పరీక్షల కోసం అత్యాధునిక పరికరాలను అందుబాటులో తీసుకొచ్చారని తద్వారా స్పష్టమైన రిసల్ట్ తక్కువ టైంలో వచ్చి టీబీ వ్యాధిగ్రస్తులకి ఖచ్చితమైన నిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి అనుగుణంగా ఉంటుందని తెలియజేశారు అదేవిధంగా టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల వారి అకౌంట్లో 500 రూపాయలు జమ చేస్తున్నారని తెలియజేశారు. ఎంతోమంది వ్యాధిగ్రస్తులు ప్రైవేట్ హాస్పిటల్లో చూయించుకొని తగ్గక గవర్నమెంట్ హాస్పిటల్ లో పూర్తి నివారణ పొందిన పేషెంట్లు కూడా ఉన్నారని కొనియాడారు. ఎంతో అధునాతనమైన మందులను గవర్నమెంట్ సప్లై చేస్తుందని తెలియజేశారు.సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో టీవీ యూనిట్ అధునాతన సౌకర్యాలతో, పరిపూర్ణ వైద్య అధికారులతో మెరుగైన వైద్య సేవలను అందిస్తోంది. ఏరియా హాస్పిటల్ పరిధిలో పెదకూరపాడు, సత్తెనపల్లి ,ముప్పాళ్ళ మండలాలతోపాటు ఇతర గ్రామాల నుంచి కూడా వ్యాధిగ్రస్తులు వస్తూ ఉంటారు. ప్రతి ఏడాది 350 మంది సాధారణ టీబి, 16 మంది మొండి క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందే టిబి వ్యాధిగ్రస్తులు అందరికీ ప్రభుత్వం ప్రతినెల రూ. 1000 ల విలువైన నిత్యావసర సరుకులను టీబి ముక్తభారత్ అభ్యను కార్యక్రమంలో భాగంగా అందిస్తోంది

**ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోండి..**

ఏరియా వైద్యశాలలో టీవీ యూనిట్ నందు డాక్టర్ డి నాగ పద్మజ ఆధ్వర్యంలో ఎన్ జే స్టాలిన్, ఎస్ కె ఇబ్రహీం, కేసిహెచ్ శ్రీనివాసరావు లు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రతిరోగికి నయమయ్యే వరకు వైద్య సేవలతో పాటు, ప్రతినెల పోషకాహార కిట్టు ను కూడా అందిస్తున్నాము. ఈ అవకాశాన్ని సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాని క్షయ వ్యాధి నుండి విముక్తులు కావాలి.

## కిల్లర్ జెంట్స్ షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 31 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేటలో కిల్లర్ జెంట్స్ షోరూమ్ ను ప్రారంభించిన. – నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .నరసరావుపేటలో పట్టణంలోని అరండల్ పేటలో కిల్లర్ జెంట్స్ షోరూమ్ ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనంతరం కిల్లర్ షోరూమ్ యాజమాన్యంకు నూతన వ్యాపార శు భాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, కొత్త మాసు మల్లారావు , కాపులపల్లి ఆదిరెడ్డి , నాగసరుపు సుబ్బరాయుడు గుప్తా , ఎన్ కె ఆంజనేయులు పలువురు నరసరావుపేట పట్టణ వ్యాపారవేత్తలు, ఆర్యవైశ్యులు, కిల్లర్ షోరూమ్ యాజమాన్యం మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ల సమస్యను పరిష్కరించండి




ఏర్పేడు ప్రజాపాలన ప్రతినిధి:ఏర్పేడు మండలం, పాత వీరాపురం గ్రామంలో గత ఏడు రోజులుగా మంచినీళ్లకు ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యేకు తెలియజేయడంతో, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వెంటనే స్పందించి ,రెండు డాక్టర్ల మంచినీళ్లు, ఒక్క లారీ ట్యాంకరు మంచినీళ్లు సరఫరా చేయడం జరిగింది. సర్పంచ్ పాత గుంట మంజుల, పాతగుంట గురువారెడ్డి ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేశారు. ఇందులో సచివాలయ సెక్రటరీ కె. వినోద్ పాల్గొన్నారు.

## 'పొగాకు దినోత్సవం '




ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి. ఏర్పేడు మండలం పాపనాడపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'పొగాకు దినోత్సవం 'సందర్భంగా గ్రామంలోని అన్ని వీధుల్లో ర్యాలీని నిర్వహించారు. బస్టాండ్ కూడాలలో మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా డాక్టర్ హర్షవర్ధన్ డిస్ట్రిక్ట్ సర్వే లైన్ ఆఫీసర్ ,డాక్టర్ అభిజ్ఞ ,డాక్టర్ సాయికి హరిణి మరియు సచివాలయ సిబ్బంది, స్టాప్ ఉద్యోగులందరూ పాల్గొని పొగాకు వలన ప్రజలకు మరియు యువతకు వాటి వలన కలిగే అనర్ధా లను, అనారోగ్యాలు గురించి మరియు పొగ తాగడం వలన క్యాన్సర్ కు గురవతారని తెలియజేశారు. కావున ప్రజలు యువత బీడీ, సిగరెట్లు కాల్చకుండా దూరంగా ఉండాలని, మంచి ఆరోగ్యం ఉంటే ఆర్థిక స్థితి బాగుంటుందని, కుటుంబంలోని పిల్లలను బాగా చదివించగలరని వారి కి మంచి భవిష్యత్తును అందించగలరని తెలియజేశారు.

## మాతృశ్రీ గండిపోచమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని కుమారదేవం లో వేంచేసి ఉన్న మాతృశ్రీ గండిపోచమ్మ అమ్మవారి ఆలయంలో హుండీ ఆదాయం లెక్కించారు ది (16/03/2023 నుండి 31/05/2023) వరకు 76రోజులకు మొత్తం మూడు లక్షల పంతొమ్మిది వేల తొంభై రూపాయలు రూపాయలు వచ్చినవి, మరియు చీరలు,కొబ్బరికాయలు అమ్ముకొనుటకు పాట నిర్వహించారు, పాట మొత్తం ఒక సంవత్సరం నకు166000 కు ఇంజవరపు వీర బ్రహ్మము దక్కించుకున్నారు, ఈ లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్,కార్యహణ అధికారి మీసాల నాగరాజు, చైర్మన్,మరియూ ఆలయ సిబ్బంది, తాళ్లపూడి కి చెందిన హరే శ్రీనివాస భక్త మండలి సభ్యులు ,గ్రామ నాయకులు పాల్గొన్నారు.


## పేదలు వర్సెస్ పెత్తందార్లు

ఒంగోలు, మే 31, :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ ఈ మధ్య కాలంలో కొత్త నినాదం ఎత్తుకున్నారు. పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటున్నారు. క్లాస్ వార్ లో ఎవరు ఎవరివైపు ఉంటారో తేల్చుకోవాలని పదే పదే చెబుతున్నారు. ఈ డైలాగు పేదలను ఆకట్టుకునేందుకే కావచ్చు. కానీ పెత్తందార్లు కూడా హర్ట్ అయ్యే అవకాశం లేకపోలేదు. నిజానికి పేదలందరూ గంపగుత్తగా ఓట్లేసే అవకాశాలు తక్కువ. మెజారిటీ ఓట్లు దక్కవచ్చు. లేకుంటే అదీ లేదు. ఎందుకంటే ప్రస్తుత ఎన్నికలు మద్యం, డబ్బుతో పాటు కులం కూడా పనిచేస్తాయనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఇప్పటికే పథకాలను పేదలకు ఇస్తూ జగన్ ప్రజా ధనాన్ని పప్పు బెల్లాలుగా మార్చారన్న కామెంట్స్ కొన్ని వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ప్రధానంగా రెడ్డి సామాజికవర్గంలో పదవులు దక్కక అనేక మంది అసంతృప్తి, అసహనంతో ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పేరిట నామినేటెడ్ పదవులను పంచుతుండటం, నామినేటెడ్ కాంట్రాక్టు పనులను కూడా వారితో పాటు మహిళలకు అప్పగిస్తుండటంతో ఒకింత ఆగ్రహంతో పెద్దరెడ్లంతా ఉన్నారు. మొన్న తిరుగుబాటు చేసిన ముగ్గురిలో ఇద్దరు రెడ్లే కావడం ఇందుకు ఉదాహరణగా కొందరు చెబుతున్నారు. అయితే పోలింగ్ రోజు పేదలే పోలింగ్ బూత్‌ల వద్దకు వస్తారని, పెత్తందారులు ఎవరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపరన్న కారణంతోనే జగన్ ఈ నినాదాన్ని ఎత్తుకున్నారని వైసీపీ నేతలే చెబుతున్నారు. అయితే రెడ్డి సామాజికవర్గంతో పాటు మరి కొన్ని వర్గాలు కూడా జగన్ వ్యవహార శైలిని తప్పుపడుతున్నారు. వారు బహిరంగంగా మాట్లాడకపోయినప్పటికీ, వివిధ రూపాల్లో వారు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా కూడా జగన్ తీరును కొందరు అభ్యంతర పెడుతూ పోస్టులు పెడుతున్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి కేవలం జగన్ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోవడం కోసమే పాకులాడుతున్నారన్న పోస్టులు ఇటీవల కాలంలో ఎక్కువగా కనపడుతున్నాయి. ప్రధానంగా బ్రాహ్మణ, వైశ్య, రెడ్డి, కమ్మ, కాపు, క్షత్రియ సామాజికవర్గం నుంచి జగన్ కు కొంత వ్యతిరేకత కనపడుతుంది. అయితే ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందన్నది మాత్రం ఇంకా స్పష్టంగా తెలియకున్నా కొంత వ్యతిరేకత అయితే ఉందన్న అంచనా వినపడుతుంది. ఇక ఉద్యోగ వర్గాలు కూడా తమకు జీతాలను సకాలంలో చెల్లించకుండా పథకాలకు పంచిపెడుతున్నారన్న అసంతృప్తిలో ఉన్నారు. జీతాలను ఒకటోతేదీన చెల్లించకపోవడం, రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల విషయంలో ఈ ప్రభుత్వం సక్రమంగా స్పందించకపోవడంతో ఇప్పటికే ఉద్యోగస్థులు ఉద్యమ బాట పట్టారు. మరోవైపు ఏసీబీ దాడులు సయితం వారికి ఇబ్బందికరంగా మారాయి. వాలంటీర్ల వ్యవస్థతోనూ కొన్ని శాఖల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా రెవెన్యూ, ఉపాధ్యాయ వర్గాలు మాత్రం జగన్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నాయన్నది పలు సందర్భాల్లో వ్యక్తమవుతుంది. దీంతో ఈసారి పేదల ఓట్లు ఎటు? అన్న టాపిక్ అయితే మాత్రం ఏపీ పాలిటిక్స్‌లో జోరుగా నడుస్తుంది. మరో వైపుమచిలీపట్నంలో కూడా పోటాపోటీగా జనసేన, వైసీపీ ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయి. చంద్రబాబు, లోకేశ్ ల పల్లకీని పవన్ కల్యాణ్, ఇతరులు మోస్తున్నట్లుగా వైసీపీ ఫ్లెక్సీలు వెలిశాయి. వీటికి పోటీగా జగన్‌ను పల్లకీలో మోస్తున్న అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో భారీ ఫ్లెక్సీలను జన సైనికులు పెట్టారు. కోనేరు సెంటర్, బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బ్యానర్లను అధికారులు, పోలీసులు తొలగించారు. అయితే వైసీపీ బ్యానర్లను మాత్రం అధికారులు టచ్ చేయలేదు. మున్సిపాలిటీ సిబ్బంది తీరుపై జనసేన కార్యకర్తలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు.

# వైసీపీని మించి టీడీపీ...

# ఉచితాలకు నిధులెలా...?

విజయవాడ, మే 31, : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నవరత్నాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. నాలుగేళ్లుగా పథకాల అమలు కోసం అభివృద్ధిని పక్కన పెట్టడంతో విపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారని ఆరోపిస్తున్నాయి. టీడీపీ అధినేత, ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబు ఈ విషయంపై తీవ్ర విమర్శలు చేసేవారు. మరి ఇప్పుడు మహానాడులో మొదటి విడత మేనిఫెస్టోలో ఆరు పథకాలను ప్రకటించారు. ఇవన్నీ ఉచిత పథకాలే. మరి వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్ అమలు చేస్తున్న పథకాల వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు పడితే... మరి చంద్రబాబు ప్రకటించిన పథకాల వల్ల సమస్యలు రావా ? అనేది ఎక్కువ మందికి వస్తున్న సందేహం. చంద్రబాబు తన సహజశైలికి విరుద్ధంగా వెళ్లారా అన్న అభిప్రాయం కూడా అక్కడే వినిపిస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఎలా ఉంది ?. ఒకటో తేదీన ఉ




ద్యోగులకు జీతం ఇవ్వాలంటే ఆర్బీఐ దగ్గర అప్పు పుట్టించుకోవాల్సిన పరిస్థితి. ఒక్క జీతాలే కాదు ఏ పథకం ఇవ్వాల్సి వచ్చినా అదే. రాష్ట్రం ఎక్కడ ఆస్తులు తాకట్టు పెట్టగలిగేవి ఉంటే తాకట్టు పెట్టి తెచ్చుకునే అప్పులు తెచ్చారని టీడీపీ నేతలు చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా మారదు. ఇప్పుడు పథకాలకే సరిపోని నిధులు.. అప్పుడు టీడీపీ పథకాలు అమలు చేయడానికి ఎలా సరిపోతాయన్నది ఇప్పుడు ప్రజలకూ వస్తున్న సందేహం. దీనికి టీడీపీ నేతలు సంపద సృష్టి అనే మాట ద్వారా సమాధానం చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య పరిస్థితి దీన స్థితికి చేరిందని నిపుణులు చెబుతున్నారు. వచ్చే ప్రభుత్వానికి అప్పులు, తాకట్టు అనే ఆప్షన్ కూడా ఉండదని అంటున్నారు. ఖచ్చితంగా వచ్చే ప్రభుత్వం పథకాలు అమలు చేయాలంటే సంపద సృష్టించాలి. ఆదాయం పెంచుకోవాలి. ఆ సంపదనే ప్రజలకు పంచాలి. సంపద సృష్టి చేతనైన నాయకుడికే పథకాలు అమలు చేసే సామర్థ్యం ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఐదేళ్ల కిందట లక్ష రూపాయల ఆదాయం ఉంటే.. ఇప్పుడు లక్షన్నర ఉండాలి. అలా ఉంటే జీతం పెరిగినట్లుగా కాదు. ద్రవ్యోల్బణంకు తగ్గట్లుగా ఆదాయం సమాన స్థితికి చేరినట్లు. అంత కంటే ఎక్కువగా ఉంటే.. సంపదను సృష్టించుకున్నట్లు. చంద్రబాబు హయాంలో ఐదేళ్లలో ఏపీ ప్రభుత్వ పన్ను ఆదాయం రెట్టింపు అయిందని.. కానీ జగన్ ప్రభుత్వం ఉన్న నాలుగేళ్లలో ఇరవై ఐదు శాతం కూడా పెరగలేదని టీడీపీ నేతలు కొన్ని లెక్కలు సోషల్ మీడియాలో విడుదల చేశారు. అది చంద్రబాబు పాలనా సామర్థ్యమని చెబుతున్నారు. ఏ రాష్ట్రంలో అయినా ఆదాయం పెరగాలంటే వ్యాపార వ్యవహారాలు పెరగాలి. ఉదాహరణకు ప్రభుత్వం ఒక్క ఏడాదిలో రూ. లక్ష కోట్లు ఇన్ ఫ్రా మీద ఖర్చు పెడితే నేరుగా పన్నుల రూపంలో కనీసం నలభై శాతం అంటే నలభై వేల కోట్లు ప్రభుత్వానికే వస్తాయి. అంటే నికరంగా ప్రభుత్వం పెట్టే ఖర్చు అరవై వేల కోట్లే ఉంటుంది. అదే లక్ష కోట్లు.. బటన్ నొక్కి అకౌంట్లలో వేస్తే.. రూపాయి కూడా రాదు. ఒక వేళ ఆ డబ్బుతో లబ్దిదారులు మద్యంతాగితే అంత కంటే ఎక్కువే వస్తుంది. కానీ ఇలాంటి పథకం వల్ల అటు తీసుకున్న వారికి.. ఇటు ఖర్చు పెట్టుకున్న వారికీ అసంతృప్తే ఉంటుంది. అదుకే ఏపీలో వ్యాపార వ్యవహారాలు పెరిగితే ఆటోమేటిక్‌గా ఆదాయం పెరుగుతుందని అంచనా. ఇదే అంశాన్ని టీడీపీ హైలెట్ చేస్తోంది. చంద్రబాబు ఇచ్చే పథకాలు అమలు చేయడానికి ఆయనకు సంపద సృష్టి అనే మార్గం ఉందని.. వాదిస్తున్నారు. చంద్రబాబు తన సహజ శైలికి భిన్నంగా వెళ్లలేదని.. గతంలోనూ పథకాలు పెట్టారని గుర్తు చేస్తున్నారు. మొత్తంగా చంద్రబాబు ప్రకటించిన ఆరు భవిష్యత్ గ్యారంటీ పథకాలు ప్రజల్లో చర్చకు కారణం అవుతున్నాయి. ఓ రాజకీయ పార్టీకి కావాల్సింది కూడా ఇదే.

# లోకేష్ నియోజకవర్గం మార్పు..?

గుంటూరు, మే 31, :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రస్తుతం యువగళం పాదయాత్రలో ఉన్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి గాని ఆయన పాదయాత్ర పూర్తయ్యే అవకాశం లేదు. చంద్రబాబు తర్వాత భావినేతగా ఎదగాలంటే లోకేష్ ఆ మాత్రం రిస్క్ చేయక తప్పదు. అయితే ఆయన మంగళగిరి నియోజకవర్గం నుంచి ఈసారి పోటీ చేస్తారా? లేదా? అన్నది హాట్ టాపిక్‌గా మారింది. రెండోసారి కూడా లోకేష్‌ను ఓడించాలన్న ఉద్దేశ్యంతో వైసీపీ హైకమాండ్ తీరు ఉంది. మంగళగిరిలో పోటీ చేస్తే ఓడించడానికి అన్ని రకాల శక్తిసామర్థ్యాలతో పాటు వ్యూహాలను కూడా అధికార పార్టీ అనుసరిస్తుంది. లోకేష్‌ను ఓడించి మానసికంగా దెబ్బతీయడమే కాకుండా, అమరావతిలో తమ పట్టును నిలబెట్టుకోవాలన్న ద్విముఖ వ్యూహంలో జగన్ ఉన్నట్లే కనపడుతుంది. అందుకోసమే రాజధాని అమరావతి ప్రాంతంలో ఆర్ 5 జోన్‌లో యాభై వేల మందికి పైగా జగన్ పట్టాలను నిన్న పంపిణీ చేశారు. పండగలాగా జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దయెత్తున జనం హాజరయ్యారు. వీరంతా మంగళగిరి ఓటర్లుగా త్వరలో మార్చే ప్రక్రియను కూడా అధికార పార్టీ చేపడుతుంది. ఒక్కొక్క కుటుంబంలో ముగ్గురు ఉన్నా లక్షా యాభై వేల ఓట్లుంటాయి. ఇద్దరుంటే లక్ష ఓట్లు ఖచ్చితంగా ఫ్యాన్ గుర్తుపై పడతాయి. దీంతో దాదాపు లక్షకు పైగా ఓట్లు వైసీపీ ఖాతాలో పడినట్లే అనుకోవాల్సి ఉంటుంది. ఇది మంగళగిరి వైసీపీకి పెద్ద ఎస్సెట్‌గా మారబోతుంది. టీడీపీ అభ్యర్థి మళ్లీ గెలుపు కోసం శ్రమించాల్సి ఉంటుంది. అసలే మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ గెలిచి దశాబ్దాలు దాటుతుంది. 1983లో ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఒకసారి, 1985లో మరొకసారి మాత్రమే అక్కడ టీడీపీకి గెలుపు సాధ్యమయింది. ట్రాక్ రికార్డు కూడా బాగా లేకపోవడంతో ఆ తర్వాత అక్కడ టీడీపీ కూడా పోటీ చేసే సాహసం చేయలేదు. 2014లో టీడీపీ తరుపున గంజి చిరంజీవి, 2019లో నారా లోకేష్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అక్కడ చేనేత సామాజికవర్గానికి చెందిన వారు ఎక్కువ. ఇప్పటికే ఆ సామాజికవర్గానికి చెందిన ముఖ్య నేతలైన మురుగుడు హనుమంతరావుకు ఎమ్మెల్సీ పదవిని, 2014లో పోటీ చేసి ఓటమి పాలయిన గంజి చిరంజీవిని వైసీపీలోకి తీసుకుని జగన్ నామినేటెడ్ పదవి ఇచ్చారు. దీనికి తోడు అదనంగా ఇప్పుడు యాభై వేల మంది ఓట్లు కలుస్తున్నాయి.

# నిలువునా ముంచుతున్న నకిలీ విత్తనాలు

కర్నూలు, మే 31, :కిలీ విత్తనాలు రైతులను నిలువునా ముంచుతున్నాయి. తక్కువ ధరకు వస్తున్నాయనే ఆశతో కొనుగోలు చేసి నష్టాలపాలౌతున్నారు. వేసవి దుక్కులు ప్రారంభం నుంచే నకిలీ మాఫియా తమ కార్యకలాపాలను విస్తరింపజేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఏడాదికేడాది అసలు విత్తన కంపెనీలను పోలినట్లుగా తయారు చేస్తూ.. ప్యాకింగ్ లో ఎలాంటి తేడా లేకుండా జాగ్రత్త పడుతూ వాటిని రైతులకు అంటగడుతున్నారు. ఫలితంగా రైతులు నిలువునా మునుగుతున్నారు. నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు ప్రాంతాలను కేంద్రాలుగా చేసుకుని మరీ దందా సాగిస్తున్నారు. కొందరు బస్సులు, ఇతర వాహనాల్లో తరలిస్తున్న వారిని విజిలెన్స్, వ్యవసాయ, పోలీసు శాఖలు సమన్వయంతో పట్టుకుంటున్నారు. అయితే వీటిని పూర్తిస్థాయిలో నకిలీ విత్తనాలకు బ్రేకులు వేయడం లేదనే విమర్శలు న్నాయి. వేయలేక పోతున్నారనే విమర్శలున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 నియోజక వర్గాలు, 57 మండలాలు, 921 రెవెన్యూ గ్రామాలు, 993 పంచాయతీలు న్నాయి. 40.52 లక్షల జనాభా, 9.06 లక్షల హెక్టార్ల సాగు భూమి ఉంది. ప్రతి ఏడాది ఖరీఫ్ సీజన్ కు ముందుగానే నకిలీ విత్తనాలు మాఫియా పుణ్యమానీ పురుడు పోసుకుని రైతులను నట్టేటా ముంచేందుకు సిద్ధం చేస్తోంది. మే మాసం చివరి వారం నుంచే ఈ తంతు ప్రారంభించి జూన్ మాసంలో రైతులకు అంటగడుతోంది. రైతులు తొలకరి చినుకులు పడగానే విత్తనాలు వేసి దిగుబడి కోసం ఎదురు చూసే సమయానికి నష్టపోయామని తెలిసి బోరున విలపించడం అనవాయితీగా మారింది. ఉమ్మడి జిల్లాలో 20 నుంచి 40 జిన్నింగ్ మిల్లులు ఉండడం, ప్రముఖ వ్యాపారులు సీడ్‌ఆర్గనైజర్ల పేరిట మాఫియాగా ఏర్పడి నాసీరకం విత్తన సరఫరా చేస్తున్నారు. ఏపీ, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో సామ్రాజ్యాన్ని విస్తరించి దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే గతేడాది నకిలీ పత్తి విత్తన వినియోగంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్షలాదిఎకరాల్లో పంటను కోల్పోయారు. సీడ్ ఆర్గనైజర్లు,దళారులు, దుకాణ దారులతో కూడిన మాఫియా పటిష్ట నెట్వర్క్ ను ఏర్పరచుకుని తమ కార్యకలాపాలను సజావుగా సాగిస్తోంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా వాటిని విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. విత్తనోత్పత్తి క్రమంలో నాణ్యతపై లేబోరేటరీల్లో పరీక్షించాలి. వ్యవసాయాధికారి మూడుసార్లు తనిఖీ చేయాలి. ఈ పంటలను ప్రత్యేకంగా కోసి ప్రాసెసింగు తీసుకురావాలి. వీటిని డీఎన్ఏ పరీక్షలో గానీ, గ్రోఔట్ ద్వారా పరీక్షించి నాణ్యతను,



జెనెటిక్ ప్యూరిటీని నిర్ధారిస్తారు. ఈ ప్రక్రియలో ఎక్కడ లోపం జరిగినా 98-99 శాతం నాణ్యత లేకపోయినా అది నాసీరకం కిందరకు వస్తుంది. విత్తనాల్లో మొలక శాతం 65 నుంచి 90 వరకు ఉండాలి. పత్తిలో మొలకశాతం 75 ఉండాలి. అంతకంటే తక్కువుంటే నాసీరకం గానీ, నకిలీ కింద లెక్కగడుతారు. అలాగే పత్తిలో బీటీ ప్రొటీన్ 90 శాతం ఉండాలి. ఈ మేరకు నాణ్యత ఉన్న వాటినే కంపెనీలు రైతులకు విక్రయించాలి. అంతేకాకుండా విత్తనాల ప్యాకెట్ల లేబుల్ పై ఆ విత్తనం నిర్దేశిత ప్రాంతానికిసరిపోతుందో లేదో విశదీకరించాలి. నాణ్యత శాతం, మొలక, తేమ శాతం, పత్తికి బీటీ ప్రొటీన్ శాతం వంటివి ఉండేలా చూడాలి. లాట్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలి. పత్తికి జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీ ధ్రువీకరణ ఉండాలి. ఇవి ఉంటేనే నాణ్యమైన విత్తనంగా గుర్తిస్తారు. జనరల్ సీడ్ సర్టిఫికేషన్ స్టాండర్డ్స్ ప్రకారం ప్రయివేట్ వెరైటీలకు ఆయా కంపెనీల స్వీయ ధ్రువీకరణ చేసుకుంటే చాలు లైసెన్స్ వచ్చినట్టే. ఆ విధంగా విత్తన చట్టం వెసులుబాటు కల్పిస్తోంది. అయితే స్వీయ ధ్రువీకరణ, విత్తనోత్పత్తి మీద నియంత్రణ విత్తన చట్టంలో లేకపోవడాన్ని ఆసరాగా తీసుకుని కొన్ని కంపెనీలు నకిలీ వరిలో విత్తన దందాకు తెరతీస్తూ రైతుల్ని నట్టేట ముంచుతు న్నాయి. అక్రమార్కులు, వ్యాపారులు కుమ్మక్కై నిర్దేశిత ప్రమాణాల ప్రకారం లేని విత్తనాలను, గడువు ముగిసిన విత్తనాలను, స్థానికంగా తయారు చేసిన విత్తనాలను పెద్ద ఎత్తున రైతులకు అంటగడుతూ విత్తన మాఫియా జేబులు నింపుకుంటోంది. ప్రభుత్వ విత్తనాలు చాలినన్ని లభించకపోవడం, నకిలీ విత్తనాలు తక్కువ ధరకు లభిస్తుండంతో రైతులు వీటిని కొని మోసపోతున్నారు. వీటి విక్రయాల్లో వాళ్లు పేరుగాంచిన కంపెనీల అసలును పోలిన అందమైన లేబుళ్లను ముద్రించి ఆకర్షణీయ మైన ప్యాకింగ్ లతో రైతులను బురిడీ కొట్టిస్తున్నారు. సాధారణంగా ఏ విత్తనాల ఖరీదు ఎక్కువగా ఉంటుందో ఆ విత్తనాలకు సంబంధించే నకిలీ విత్తనాలు పుట్టు కొస్తుంటాయి. కొంతమంది ఆర్గనైజర్లు, దళారులు కుమ్మకై ఉత్పత్తి చేస్తున్న నకిలీలో సింహభాగం పత్తి విత్తనం కావడం గమనార్హం. ఉదాహరణకు ఒక ఎకరాలో పత్తి సాగుకు ఏకంగా రూ.1,500 విలువైన విత్తనాలను విత్తాల్సి ఉంటోంది. ఈ కారణంగానే ఈ పంటకు సంబంధించి తక్కువ ధరతో నకిలీ విత్తనాలు పుట్టుకొస్తున్నాయి. రైతులు కూడాఎప్పటికప్పుడు ధర తక్కువగా ఉంది కదా అని వాటినే కొనుగోలు చేస్తూ దిగుబడి రాక మోసపోతు న్నారు. ఈ సారి పత్తి సాగు మరింత పెరుగుతుందనే అంచనాల నేపథ్యంలో నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్ ను ముంచెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే నకిలీ విత్తనాలు ఉత్పత్తి ముఠాలు, కొంత మంది వ్యాపారులు సన్నాహాలు చేసుకునే క్రమంలో పోలీసులకు అడ్డంగా పట్టు పడుతుండడం విశేషం. కర్నూలు జిల్లాలో పత్తిని ఎక్కువగా పశ్చిమ ప్రాంతంలో సాగు చేస్తారు. గతేడాది దాదాపు 3 లక్షల హెక్టార్లలో పత్తి సాగు కాగా, ఈ ఏడాది అదే స్థాయిలో పత్తి సాగు అయ్యే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాకు 15 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరంగా గుర్తించగా ఇప్పటివరకు 8 లక్షలకు పైగా విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. సాధారణంగా పత్తి మొక్కజొన్న, మిర్చి నూటికి నూరు శాతం ప్రయివేట్ కంపెనీలే సమకూర్చుతున్నాయి. ఇక కంది, వరిలో 50 శాతం కూడా ప్రయివేట్ విత్తనమే. ఇవన్నీ కూడాచట్టం పరిధిలోకి రావు. ఇదే సమయంలో విత్తు కొరత, అధిక ధరలు నకిలీ విత్తన విక్రయాలకు తెర లేపుతున్నాయి. చిన్నాపెద్దా కంపెనీలు నాసీరకం విత్తనాలు విక్రయిస్తున్నాయి. ఈ క్రమంలోనే వీటికి సంబంధించి జిల్లాలో 150 మంది వరకు ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం. రైతులకు, కంపెనీలకు మధ్య బ్రోకర్లుగా వ్యవహరిస్తూ కొందరు ఫర్టిలైజర్ దుకాణ నిర్వాహకులు కల్తీ విత్తనాలను అంటగడుతున్నారు. ఇవేమీ తెలియని రైతులు నకిలీ విత్తనాలు వినియోగించి పంట ఉత్పత్తులు రాగా నిండా మునిగిపోతున్నారు. చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతు న్నారు. గతంలో జిల్లాలో దాదాపు 10 కంపెనీలపై అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేసి చేతులు దులుపుకున్నారు. 10 కంపెనీలపై చేసిన దాడుల్లో రీసైక్లింగ్ వ్యవహారం బయటపడింది. ఒక విత్తన డీలర్ ఒక సాధారణ పత్తి విత్తన ప్యాకెట్ అమ్మితే రూ.25 నుంచి రూ.30 ల వరకు లాభం వస్తుంది. అదే బీటీ -3 విత్తన ప్యాకెటు విక్రయిస్తే రూ.500, లూజ్ విక్రయిస్తే కిలోకు రూ. వెయ్యి చొప్పున మిగులుతాయి. ఈ క్రమంలోనే నకిలీ విత్తన వ్యవహారానికి తెర తీస్తూ అనేక ముఠాలు పోలీసులకు అడ్డంగా దొరికిపోతున్నారు.



# ఆ సినిమా పైనే చరణ్


## 'గేమ్ ఛేంజర్' రిలీజ్ ఆధారపడి ఉందా ?





ప్రస్తుతం మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్ గా భారీ సినిమాల దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక సినిమా గేమ్ ఛేంజర్. పొలిటికల్ యాక్షన్ ఎంటర్టైనర్ గా గ్రాండ్ లెవెల్లో తెరకెక్కుతున్న ఈ మూవీని దిల్ రాజు నిర్మిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఇటీవల రిలీజ్ అయి అందరిలో మంచి హైప్ ఏర్పరిచాయి. అయితే గేమ్ ఛేంజర్ పక్కాగా ఎప్పుడు రిలీజ్ అవుతుంది, అలానే మూవీ నుండి గ్లింప్స్, టీజర్, సాంగ్స్, వంటి అప్ డేట్స్ ఎప్పుడు వస్తాయి అనేది ప్రస్తుతం చరణ్ ఫ్యాన్స్ లో ఒకింత ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఇటు ఈ మూవీతో పాటు అటు కమల్ తో భారతీయుడు 2 మూవీ కూడా తీస్తున్నారు శంకర్. అయితే వీటిలో భారతీయుడు 2 రాబోయే ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుండగా గేమ్ ఛేంజర్ సమ్మర్ కి రిలీజ్ కానుందనే వార్తలు కొద్దిరోజులుగా మీడియా మాధ్యమాల్లో ప్రచారం అవుతున్నాయి. కాగా వీటిలో భారతీయుడు మూవీనే ముందుగా రిలీజ్ చేయాలని శంకర్ సహా ఆ మూవీ టీమ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిని బట్టి రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ రిలీజ్, కమల్ నటిస్తున్న భారతీయుడు 2 పై ఒకరకంగా ఆధారపడి ఉందని అంటున్నాయి సినీ వర్గాలు. మరి చరణ్ ఫ్యాన్స్ ఆశిస్తున్నట్లు గేమ్ ఛేంజర్ రిలీజ్ పై క్లారిటీ రావాలి అంటే మరికొన్నాళ్లు ఆగాల్సిందే అని తెలుస్తోంది.

# "బ్రో" లో 'గుడుంబా శంకర్' ట్రీట్.?

ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు తన మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ ల కాంబినేషన్ లో దర్శకుడు సముద్రకని తెరకెక్కిస్తున్న ఇంట్రెస్టింగ్ చిత్రం "బ్రో ద అవతార్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం మీద మంచి అంచనాలు అంతకంతకూ పెరుగుతూ వస్తుండగా ఈ సినిమాపై లేటెస్ట్ గా ఓ క్రేజీ న్యూస్ అయితే వైరల్ గా మారింది. ఈ చిత్రంలో థమన్ పవన్ వింటేజ్ ట్యూన్స్ ని మిక్స్ చేస్తున్నాడని ఇది వరకే తెలియగా లేటెస్ట్ గా అయితే ఓ సాంగ్ కోసం పవన్ నటించిన గుడుంబా శంకర్ చిత్రం నుంచి కిల్లీ కిల్లీ సాంగ్ లో బిట్ అయితే ఈ సినిమాలో ప్లాన్ చేస్తున్నట్లు గా ఇప్పుడు తెలుస్తోంది. దీనితో అయితే అసలు ఇదో రీమేక్ అనే విషయమే పక్కకు వెళ్లిపోయినట్టు అని చెప్పాలి. మరి క్రేజీ మార్పులు ఎలా ఉంటాయో చూడాల్సిందే. ఇక ఈ చిత్రానికి త్రివిక్రమ్ మాటలు అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్నారు.




# హైప్ పెంచుతున్న "మహేష్ 28" నుంచి మరో సాలిడ్ పోస్టర్.!




ప్రస్తుతం మన టాలీవుడ్ నుంచి సెన్సేషనల్ హైప్ లో అయితే ఉన్న చిత్రాల్లో సూపర్ స్టార్ మహేష్ బాబు మరియు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ల కాంబినేషన్ లో వస్తున్న క్రేజీ హ్యాట్రిక్ చిత్రం కూడా ఒకటి. మరి దీనిపై నెక్స్ట్ లెవెల్ హైప్ ఉండగా ఇపుడు సినిమా ఫస్ట్ గ్లింప్స్ సహా టైటిల్ రివీల్ రోజు రావడంతో మహేష్ బాబు ఫ్యాన్స్ లో నెక్స్ట్ లెవెల్ ఎగ్జైట్మెంట్ అయితే నెలకొంది. ఇక మహేష్ మాస్ స్ట్రైక్ కోసం అంతా ఎదురు చూస్తుండగా ఈ డే ని మరింత స్పెషల్ గా మారుస్తూ మేకర్స్ మరో సాలిడ్ పోస్టర్ ని రిలీజ్ చేస్తున్నట్టుగా అనౌన్స్ చేయగా ఇప్పుడు సినిమా నుంచి ఆ పోస్టర్ ని సూపర్ మహేష్ తన తండ్రి స్వర్గీయ కృష్ణ గారి జయంతి కానుకగా అయితే ఫ్యాన్స్ కి అందించారు. మరి ఈ పోస్టర్ లో మహేష్ మరింత సూపర్ మాస్ పోస్టర్ లో కనిపిస్తున్నారు. తలకి గుడ్డ కడుతూ ఓ అదిరే ఫైట్ సీక్వెన్స్ కోసం సిద్ధం అవుతున్నట్టుగా ఈ పోస్టర్ ఆ బ్యాక్గ్రౌండ్ చూస్తే అర్ధం అవుతుంది. మరి మొత్తానికి అయితే ఈసారి మోత గట్టిగానే మోగేలా ఉందని చెప్పాలి. ఇక ఈ సినిమాలో పూజా హెగ్డే, శ్రీ లీల లు హీరోయిన్స్ గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే హారికా హాసిని వారు నిర్మాణం వహిస్తున్నారు.

# లై డిటెక్టర్ లో దొరికిపోయిన గ్లోబల్ స్టార్

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా గూఢచారి సిరీస్ సిటాడెల్‌లో రిచర్డ్ మాడెన్ తో కలిసి కనిపించింది. రస్సో బ్రదర్స్ రూపొందించిన యాక్షన్-ప్యాక్డ్ సిరీస్ కథాంశం ఆద్యంతం ఆసక్తికరం. గ్లోబల్ గూఢచారి సంస్థ సిటాడెల్ లో పనిచేస్తున్న ఇద్దరు ఎలైట్ ఏజెంట్లు మాసన్ కేన్ (రిచర్డ్ మాడెన్)- నదియా సిన్హ్ (ప్రియాంక) లు ఈ ప్రపంచాన్ని కాపాడేందుకు ఏం చేశారన్నదే ఈ సిరీస్. ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. తాజా ప్రమోషన్స్ లో పీసీ గురక పెట్టడం సహా సినిమాల గురించి ఇతర విషయాలపైనా ఓపెనైంది. ప్రశ్నోత్తరాల సెషన్ లో పీసీకి రకరకాల ప్రశ్నలు ఎదుర య్యాయి. లై డిటెక్టర్ టెస్ట్ లో మన సులో దాగిన స్పష్టమైన ఆలోచ నలను ఓపెనైంది. తనకు నచ్చని అసహ్యించుకునే సినిమాలో ఎప్పుడైనా నటించారా? అని ప్రశ్నించగా



.. నటించానని ప్రియాంక చోప్రా ఒప్పుకుంది. అది ఏ సినిమా అనేది నేను మీకు చెప్పలేను.. కానీ అనుభవం చాలా విద్వేషంతో కూడుకున్నది. నేను గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. నా లైన్ (సీన్) లకు అర్థంపర్థం లేదు. నన్ను ఒక ఆడ బొమ్మగా చిత్రీకరించారు. ఇది సాధారణ పాత్ర కాదు.. చాలా కఠినమైనది... అని తెలిపింది. పబ్లిక్ ఫార్టింగ్ కన్ఫెషన్ గురించి ప్రస్తావించగా.. అవును నేను పబ్లిక్ గా ఇబ్బందికి గురయ్యాను. కానీ అవి నిశ్శబ్దంగా ఘోరమైన అనుభవం అని ప్రియాంక అంగీకరించింది. అలాగే తనను ఎవరైనా ఎక్కడున్నారు? అని అడిగితే తాను ఇంకా వచ్చే దారిలో ఉన్నానని తరచుగా చెబుతుంటానని నవ్వుతూ తెలిపింది. పరాటాలు బర్గర్లు ఏవి మీకు ఇష్టం అన్న ప్రశ్నకు పరాఠాలు తనకు ఇష్టమని తెలిపింది. గురక తిరస్కరణ లేదా ఇతరుల గురకపై పరిశీలన గురించి ప్రశ్నించగా... ప్రియాంక తన భర్త నిక్ జోనాస్ గురకపై వేరే విధంగా చెప్పినా కానీ నిద్రలో గురక పెట్టడాన్ని ఖండించానని తెలిపింది. తనను తాను తరచుగా ఏవైనా ప్రతిబింబం కనిపించే చోట తనని తాను చూసుకునేందుకు ఇష్టపడతానని పీసీ వెల్లడించింది. హాలీవుడ్ బాలీవుడ్ లో ఏది మీ ఎంపిక? అని అడిగినప్పుడు కేవలం నవ్వుతూ సరిపుచ్చింది. ముఖ్యంగా ఆమె సమాధానాలు లై డిటెక్టర్లో సానుకూల సూచికలను పొందాయి. గురక గురించి తాను మాట్లాడిన విషయాలు తప్ప మిగతావన్నీ కరెక్టే. ప్రియాంక సిటాడెల్ సిరీస్ లో పుట్టుమచ్చని బహిర్గతం చేయకపోవడానికి ఆసక్తికర కారణం తెలిపారు. తన పే గ్రేడ్ కంటే దాని విలువ చాలా ఎక్కువ! అని సరదాగా పేర్కొంది.

# టర్కీలో ఖుషి గా ఎంజాయ్ చేస్తోన్న సమంత



సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం శివ నిర్వాణ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ కి జోడీ గా ఖుషి మూవీలో నటిస్తోంది. పాన్ ఇండియా లెవల్ లో తెరకెక్కుతోన్న ఈ మూవీ ప్యూర్ లవ్ స్టోరీ గా ఉండబోతోంది. ఇప్పటికే ఈ సినిమా టాకీ పార్ట్ మొత్తం కంప్లీట్ అయ్యింది. ప్రస్తుతం సాంగ్స్ చిత్రీకరణ జరుగుతోంది. కొద్ది రోజుల క్రితం మణిరత్నం సినిమా టైటిల్స్ తో వచ్చిన లవ్ సాంగ్ ప్రేక్షకులకి భాగా కనెక్ట్ అయ్యింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఓ రొమాంటిక్ సాంగ్ చిత్రీకరణ కోసం ఖుషి టీమ్ మొత్తం టర్కీ వెళ్ళింది. అక్కడ విజయ్ దేవరకొండ సమంత మీద సాంగ్ ని షూట్ చేస్తున్నారు. ఇక తాజాగా సమంత టర్కీలో ఇంటరెస్టింగ్ ఫోటోల ని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. పొడవాటి ఆలివ్ గ్రీన్ డార్క్ షేడ్స్ గౌను ధరించిన సమంత పచ్చిక మీద పడుకొని ఫోటోల కి ఫోజులు ఇచ్చింది. కళ్ళజోడు ధరించి ఆకాశంలోకి చూస్తూ ఉన్న సమంత పిక్ ఇప్పుడు వైరల్ గా మారింది. ఇదిలా ఉంటే మరో వైపు విజయ్ దేవరకొండ కూడా టర్కీ రెస్టారెంట్ లో అక్కడి ఫుడ్ ని ఆశ్వాదిస్తున్నట్లు కొన్ని ఫోటోలు ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేశారు. అవి కాస్తా ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. మొత్తానికి టర్కీలో ఖుషి సినిమా షూటింగ్ కోసం వెళ్లి సామ్ విజయ్ తమకి ఇష్టమైన మూడ్ ని ఆశ్వాదిస్తున్నారని చెప్పొచ్చు. ఇదిలా ఉంటే ఈ మూవీ కంప్లీట్ చేసుకొని విజయ్ దేవరకొండ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో చేయబోయే ప్రాజెక్ట్ పైకి వెళ్ళనున్నాడు. ఇక సమంత సిటాడెల్ వెబ్ సిరీస్ షూటింగ్ స్టార్ట్ చేయనుంది. అలాగే హిందీ లో ఆయుష్మాన్ ఖురానా హీరో గా చేస్తోన్న మూవీలో ఘోస్ట్ రోల్ లో కనిపించనుంది. దాంతో పాటుగా రీసెంట్ గా ఇండియన్ బ్యాక్ డ్రాప్ హాలీవుడ్ మూవీకి సైన్ చేసింది. ఇదిలా ఉంటే ఖుషి మూవీ ని సెప్టెంబర్ 1న రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం సాంగ్స్ చిత్రీకరణ పూర్తయిన తర్వాత కంప్లీట్ గా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ కానుంది. దాంతో పాటు పాన్ ఇండియా ప్రాజెక్ట్ కాబట్టి వీలైనంతగా ఇప్పటి నుంచి సినిమాని మార్కెట్ లోకి రీచ్ చేసే పనిలో శివ నిర్వాణ ఉన్నారు.

# యూవీని సేవ్ చేసిన ప్రభాస్



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హోమ్ బ్యానర్ గానే యూవీ క్రియేషన్స్ ఉందని చెప్పాలి. ప్రభాస్ అన్నయ్య ప్రమోద్ ఈ ప్రొడక్షన్ నుంచి ముగ్గురు నిర్మాతలలో ఒకరిగా ఉన్నాడు. ఇక యూవీ క్రియేషన్స్ ప్రభాస్ తో సాహో రాధేశ్యామ్ సినిమాలు నిర్మించింది. రెండు భారీ బడ్జెట్ తో తెరకెక్కిన పాన్ ఇండియా సినిమాలే. అయితే ఈ మూవీస్ రెండు కూడా కమర్షియల్ గా సక్సెస్ అందుకోలేదు. రాధేశ్యామ్ అయితే డిజాస్టర్ అయ్యింది. దీంతో యూవీ క్రియేషన్స్ ఈ మూవీ కారణంగా చాలా నష్టపోయింది. దీంతో ఆర్ధికంగా ఇబ్బందులు ఎక్కువైపోయి యూవీ క్రియేషన్స్ నుంచి ఇద్దరు నిర్మాతలు సపరేట్ అయిపోయి వేరొకరితో కలిసి కొత్త ప్రొడక్షన్ హౌస్ లు స్టార్ట్ చేశారు. ఇదిలా ఉంటే ఇప్పుడు యూవీ క్రియేషన్స్ ఆర్థిక ఇబ్బందులని డార్లింగ్ ప్రభాస్ రెండు డీల్స్ తో క్లోజ్ చేసాడని తెలుస్తోంది. ఆదిపురుష్ మూవీ కి నిర్మాణ భాగస్వామిగా యూవీ క్రియేషన్స్ ఉంది. అయితే ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేయలేని సిచువేషన్ లో యూవీ ఉందంట. దీంతో ఆదిపురుష్ తెలుగు రాష్ట్రాలలో రిలీజ్ రైట్స్ ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ కి ఇచ్చేశారు. ఏకంగా 170 కోట్ల డీల్ కుదుర్చుకొని అవుట్ రేట్ కి రైట్స్ ఇచ్చేశారు. దీంతో పాటుగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో చేస్తోన్న స్పిరిట్ మూవీ తెలుగు రైట్స్ ని కూడా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ కి ఇచ్చారంట. ఈ రెండు డీల్స్ ద్వారా యూవీ క్రియేషన్స్ కి పెద్ద మొత్తంలో డబ్బు సమకూరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో యూవీ వారికి రాధేశ్యామ్ తో వచ్చిన నష్టాలని పూడ్చుకొని రికవరీ అయినట్లు టాక్. దీంతో మరల పెర్ఫెక్ట్ ప్లానింగ్ తో సినిమాలు ప్లాన్ చేయాలని అనుకుంటున్నారంట.

ఏది ఏమైనా యూవీ క్రియేషన్స్ వెనుక ప్రభాస్ ఉండటంతో ఆ ప్రొడక్షన్ హౌస్ ఇప్పుడు రెండు పెద్ద డిజాస్టర్ ల తర్వాత కూడా మెల్లగా కోలుకుంటుంది. ప్రస్తుతం యూవీ క్రియేషన్స్ నుంచి అనుష్కశెట్టి నవీన్ పొలిశెట్టి కాంబినేషన్ లో తెరకెక్కిన మిస్టర్ అండ్ మిస్సెస్ శెట్టి మూవీ రిలీజ్ కి రెడీ అవుతోంది. అలాగే యూవీ కాన్సెప్ట్స్ నుంచి అనగనగా ఒక రాజు అనే మూవీ నవీన్ తో తెరకెక్కిస్తున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com